ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 295 | Friday 27 February 2026 | Vol.No 27 Issue No .295 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే నిర్మాణం
- సిబిఐ విచారణ కోరినా పట్టించుకోని బిజెపి
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఫిబ్రవరి26 : తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల అవినీతిపై కీలక

మిగతా 2లో..

## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

- మౌళిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు
- ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే
- శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి26 : కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్

మిగతా 2లో..

## సిఎం రేవంత్‌లో హిమాచల్ మంత్రి భేటీ



మిగతా 2లో..

## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలు

- మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం




మిగతా 2లో..

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఎంవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 : ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్లు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ

మిగతా 2లో..

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం



హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక

మిగతా 2లో..

## కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

- నాలుగు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 : నాగర్‌కర్నూల్‌లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై

మిగతా 2లో..

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్



ఖమ్మం,ఫిబ్రవరి26 : తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని

మిగతా 2లో..

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

- వలసదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం



న్యూయార్క్,ఫిబ్రవరి26 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల

మిగతా 2లో..

## ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణ

- మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు
- ఏపి క్యాబినెట్ సబ్ కమిటీలో నిర్ణయం



అమరావతి,ఫిబ్రవరి26 : 2027 జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరిగే గోదావరి పుష్కరాలను 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన 2027 గోదావరి పుష్కరాలపై క్యాబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో భేటీ అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐదు అంశాలపై ఈ

మిగతా 2లో..

## నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

- వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి
- పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
- గోదావరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా
- తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు



అమరావతి,ఫిబ్రవరి26 : పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా- కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ

మిగతా 2లో..

## కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే ప్రక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టా÷–గ్గ÷ట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది (÷బిటసజీ ఇనీబీసబి తిపపతిణసజీబితిసీని ఇజీబ). ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

## ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణ

భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. గత భేటీలోని అంశాలు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల సలహాలు, సూచనలు తదితర అంశాలపై చర్చించింది. మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని క్యాబినెట్ సబ్ కమిటీ భావించింది. 8 నుంచి 10 కోట్ల మంది ఈ పుష్కరాలకు వస్తారని క్యాబినెట్ సబ్ కమిటీ అంచనా వేస్తోంది. 4516 మీటర్ల మేర 373 ఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలకు అంచనా వేసింది. గతంలో ఉన్న 234 ఘాట్ల సంఖ్య పెంపునకు చర్యలు చేపట్టింది. పుష్కరాల ప్రధాన రోజుల్లో దాదాపు కోటి మంది వస్తారని అంచనా వేసింది. పవిత్ర స్నానానికి 2.25 కోట్ల మంది వస్తారని అంచనా వేసింది. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ పక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ధరలకే టెంట్ సిటీలు, హోమ్ స్టేలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌తో క్యాబినెట్ సభ కమిటీ చర్చించింది. ఈస్ట్ గోదావరిలో 102 ఘాట్లు, వెస్ట్ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు.. మొత్తంగా 369 ఘాట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీలో మొదటి గోదావరి పుష్కర ఘాట్ పోలవరం జిల్లాలో గుండాల, చివరి ఘాట్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలో గోవలంక ఘాట్, వెస్ట్ గోదావరిలో నర్సాపురం ఘాట్ అని కమిటీ వెల్లడించింది. భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకుంది. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను నియమించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే కట్టారని పొంగులేటి ఆరోపించారు. 38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి, తమ రాచరికాన్ని చాటుకోవడం కోసం లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించారు. తీరా చూస్తే ఎన్నికల ముందు ఆ ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయిందని ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో 162 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, అందులో 50 టీఎంసీలు తిరిగి సముద్రం పాలయ్యాయని ఆయన గణాంకాలతో వివరించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరినప్పటికీ, బీఆర్ఎస్ , బీజేపీల మధ్య ఉన్న అంతర్గత 'ఫెవికల్' బంధం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి ఆరోపించారు. కేంద్ర సంస్థల నివేదికల ఆధారంగానే తాము జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కానీ దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష సభ్యులు పారిపోయారని దుయ్యబట్టారు. సభలో చర్చకు రమ్మంటే కుంటిసాకులు చెప్పే బావబావమరుదులు బయట మాత్రం అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. నిత్యం పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ, శవాల మీద చిల్లర ఏరుకునే రకంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలు వీరి నిజస్వరూపాన్ని చూశారు కాబట్టే అన్ని ఎన్నికల్లో ఓడగొట్టారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంత నీటిని నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ వాసులకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ స్వార్థ నిర్ణయాల వల్ల రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి పోయిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరో 15 ఏళ్లు ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పనులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షం దమ్ముంటే అసెంబ్లీకి రావాలని ఆయన సవాల్ విసిరారు.

## సిఎం రేవంత్‌తో హిమాచల్ మంత్రి భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి26 :హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

హామీ ఇచ్చారు. ఓూగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి. రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

**- ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే**

తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్–1, 171 మంది గ్రూప్–2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి నది నుంచి సగటున ఏడాదికి 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని వివరించారు. వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గంగా–కావేరీ అనుసంధానం జరగాలన్నది తన ప్రగాఢమైన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. గంగా – కావేరి అనుసంధానం సాధ్యా సాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని ప్రస్తావించారు. నదులు అనుసంధానం చేసి, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్ల మేర కాలువలను విస్తరించి కుప్పంలో పరమ సముద్రం చెరువు వరకూ నీరిచ్చామని వివరించారు. మడకశిర వరకూ నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంత దాహార్తిని తీర్చామన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రస్తావించారు. సాగునీటిపై 2014 నుంచి 2019లో రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గడిచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు చేయగలిగామని వివరించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకూ నీరిచ్చి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేసి 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని వెల్లడించారు. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురంతో సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా మార్కాపురం, ఒంగోలు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. 30 ఏళ్ల ముందు ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి.. మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2500 కోట్ల మేర ఇంకా ఖర్చు చేయాల్సి ఉందని వివరించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ క్రెడిట్ మొత్తం వైసీపీనే చోరీ చేస్తోందని ఆగ్రహించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే జగన్ రెడ్డి రిబ్బన్ కట్ చేశారని ఎద్దేవా చేశారు. కుప్పం లోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో పోశారని విమర్శించారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులని నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. డయాఫ్రాం వాల్‌ను గోదాట్లో కలిపేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. పుష్కరాలకంటే ముందు ఆ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మాటిచ్చారు. చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాలకు నీరు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. 1312 టీఎంసీల నీటిని ఏపీ ప్రాజెక్టుల్లో నిల్వ చేసుకునే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ప్రస్తుతం 793 టీఎంసీల నీటితో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లూ కళకళలాడుతున్నాయి. మే 15 తేదీన నారుమళ్లకు నీరిచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. 16 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సాగుతో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉంది. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నాం. ఏపీ వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపునకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సగటున 7 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భజలాలు గణనీయంగా పెరగటంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా వినియోగం కూడా తగ్గింది. తద్వారా రూ.91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యింది. ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్క తిరుమలలోనే 89 శాతం మేర పచ్చదనం ఉంది. గత పాలనలో గుండ్ల కమ్మ గేట్లు కొట్టుకుపోతే గేట్లు పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. వైసీపీ హయాంలో పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోతే.. దాన్ని కూడా గుర్తించలేదు. జగన్ హయాంలో చేయని తప్పునకు నన్ను 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాను. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్టుకున్నాయో చూశాం. నీరుంటే ఎలాంటి సమస్యలూ రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకొస్తున్నారు.

ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నాను. వ్యవసాయానికి, పరిశ్రమలకు నీరు ఇవ్వడంతో పాటూ ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యాన్ని సాధించినట్లే. తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకూ నీరిచ్చే ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు బ్లూ ప్రింట్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం అని చంద్రబాబు వివరించారు.

# తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ట బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పు జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరఫున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

హైదరాబాద్,ఫిబ్రవరి26 : తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర – మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ – మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ – నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా – జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ – టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ – టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ – మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్– రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ – మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ – భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి – హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా – మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి – లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి – యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ – నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చి 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ–ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

# సంపాదకీయం

## మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !

బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

## కాంకేర్‌లో లొంగిపోయిన డీవీసీఎం మాసే బార్సా ఏకే-47తో పోలీసుల ముందు లొంగుబాటు

చర్ల, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): చర్ల మండల సరిహద్దు రాష్ట్రమైన చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కాంకేర్‌లోని చింద్‌పదర్ గ్రామంలో మావోయిస్టు డివిసీఎం మాసే బార్సా ఎకే -47తో పోలీసులకు లొంగి పోయింది. 2003 నుండి దండకారణ్యం, అబుజ్మద్,ఉత్తర బస్తర్ ప్రాంతాలలో చురుగ్గా పనిచేస్తున్న మాసే, సంస్థను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలోకి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. అటవీ ప్రాంతం నుండి బయలుదేరిన తర్వాత, ఆమె నేరుగా కాంకర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నిఖిల్ రేఖ వద్దకు వెళ్లి లొంగిపోయింది. ఆమె వద్ద నుంచి ఏకే 47 , వాకిటాకి, స్వాధీనం చేసుకున్నారు. ఈ లొంగుబాటు ప్రక్రియలో నారాయణపూర్ జర్నలిస్ట్ రోషన్ ఠాకూర్ కీలక పాత్ర పోషించారు. ఆయన మాసే ను అటవీ ప్రాంతం నుండి సురక్షితంగా కాంకేర్ ఎస్పీ కార్యాలయా నికి తీసుకెళ్లారు. ఠాకూర్ "జోహార్ బస్తర్: మావ నాతే మావ సమాచార్" జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సుందర్ రాజ్ పి. పోలీస్ సూపరింటెండెంట్ నిఖిల్ రఖేచా కూడా ఇతర మావో యిస్టులు హింసను త్యజించి ప్రధాన స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉద్యమం ప్రభుత్వ పునరావాస విధానంలో భాగమని అధికారులు తెలిపారు.

## సిఎన్జి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో కృష్ణా నది సమీపంలో పెట్రోల్, డీజిల్‌తో పాటు సిఎన్‌జి గ్యాస్ అందుబాటులోకి వచ్చింది. భారత్ పెట్రోలియంలో భాగంగా మెగా గ్యాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిఎన్‌జి ఫిల్లింగ్ స్టేషన్‌ను పెట్రోల్ బంక్ ల జిల్లా అధ్యక్షుడు.ఎస్ఎస్ ఎంట్రప్రజెస్ పెట్రోల్ బంక్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి మెగా గ్యాస్ కంపెనీ మేనేజర్ వికాస్ తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిఎన్‌జి వాహనాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే నేషనల్ హైవే పైన దీని వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ఆటోడ్రైవర్ల



వాహన యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమములో కంపెనీ అధికారులు వాహన యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్, ఫిబ్రవరి 26 :( విజన్ ఆంధ్ర)బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసాగగా, విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు.

## రాంప్ ద్వారా మహిళలకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణ మద్దతు -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారావు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): రాంప్ మహిళా త్వరణ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎం.ఎస్.ఎం.ఈ. లకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణం మద్దతును అందించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గల సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సెర్ప్ డి.పి.ఎం. నాన్ ఫామ్ నాగజ్యోతి, వీ హబ్ సంచాలకులు జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఉహా లతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళ వ్యవస్థాపకులకు ఐటిఈ-సి విభాగం, వీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు, భారత ఎంఎస్ఎమ్ఈ మంత్రిత్వ శాఖ మద్దతుతో రాంప్ ద్వారా మహిళల నేతృత్వంలోని సంస్థలు, ఎంఎస్ఎమ్ఈ నిర్మాణాత్మక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. 2 సంవత్సరాల ఈ కార్యక్రమం ఎంపిక చేసిన మహిళా వ్యవస్థాపకులకు వ్యాపారహొహొవృద్ధిని వేగవంతం చేసేందుకు, వారి ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు అవకాశంహొహొఅందిస్తుందని తెలిపారు. వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్, తయారీ, హస్త కళలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలోని సంస్థలు, వ్యాపార నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి అభివృద్ధి,హొహొవైవిధ్యీకరణ, బ్రాండింగ్, మార్కెట్ ఆక్సెస్, క్రెడిట్ లింకేజ్ లకు నిపుణుల మార్గదర్శకత్వంలో మద్దతు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్మాన్, అబిద్, శ్రీకర్ పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాకు నూతన కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): 2015 IAS బ్యాచ్ కి చెందిన అనురాగ్ జయంతి యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.
అనురాగ్ జయంతి గతంలో భోధన్ , ఖమ్మం జిల్లాలో సబ్ కలెక్టర్ గా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా , జి హెచ్ ఎం సి పరిధిలో ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ గా పని చేశారు, ప్రస్తుతం జి హెచ్ ఎం సి రాజేంద్ర నగర్ లో జోనల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న అనురాగ్ జయంతి బదిలీ పై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. విద్యా, వైద్య రంగాలతో పాటు అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమగ్ర అభివృద్ధి దిశ గా జిల్లా ముందుకు సాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(విజన్ ఆంధ్ర): ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తనిఖీలు నిర్వహించారు. గురువారం రోజు భువనగిరి లోని టైమ్స్ కళాశాల మరియు భువనగిరి లోని శ్రీ చైతన్య కళాశాల లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయా అనే అంశంపై అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రశ్నాపత్రాల పంపిణీ విధానం తదితర అంశాలను పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరు, తాగునీరు, విద్యుత్, కూర్చునే ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్విజిలేటర్లు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి



మాల్ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం పరీక్షలను నిర్వహించాలని, విద్యార్థులందరూ ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీమతి సీతక్క ను ఘనంగా సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్



ములుగు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు దశాబ్దాల తమ చిరకాల కోరికను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. ఉద్యోగులు పెన్షనర్లకు 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపజేయడంతోపాటు ఉద్యోగులకు పెన్షనర్స్ కు ఆరోగ్య పథకాన్ని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం పట్లకు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మేడారం లో దనసరి అనసూయ సీతక్క ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు పెద్ద సంఖ్యలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు . ఉద్యోగులు పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య భీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు . 1998 వ్యాధులకు నగదు రహిత చికిత్సను పొందే విధంగా అవకాశం లభించడం నిజంగా వరమన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు , సెక్రెటరీ కందుల జీవన్ కుమార్ , రాష్ట్ర జిల్లా నాయకులు ప్రకాష్ రెడ్డి ,కే కొమరయ్య, దీప రెడ్డి ,ఎం రాజు ,రఫిక్ ,రాజేశ్వరరావు, డి రాజు ,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల ఇంటికే శ్రీ సీతా రాములవారి కల్యాణ తలంబ్రాలు



నిజామాబాద్ ఫిబ్రవరి 26:( విజన్ ఆంధ్ర ): సమస్త ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల ప్రజలకు తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.సి.కార్గో సేవా విభాగం ద్వారా నడపబడుతున్న ఆర్.టి.సి. కార్గోలో భక్తులు "భద్రాచలంలో ఈ నెల 27 న నిర్వహిస్తున్న శ్రీరామ నవమి పండగ రోజు జరిగే శ్రీ సీతా రాములవారి కల్యాణానికి" వెళ్ళలేని భక్తులకు కేవలం రూ.151/- కి "శ్రీ సీతా రాములవారి కల్యాణ తలంబ్రాలు" ఇంటి వద్దకే తెచ్చి ఎవ్వబడుతోందని రీజినల్ మేనేజర్ టి. జోస్నా తెలిపారు. ఈ సదుపాయాన్ని tgsrtclogistics.co.in అనే వెబ్సైట్ ద్వార RTC కార్గో నిజామాబాద్,కామారెడ్డి జిల్లా లోని అన్నీ ఆర్.టి.సి. కార్గో కౌంటర్ వద్ద కూడా బుక్ చేసుకునే అవకాశం కలదు.ఈ సదావకాశని మన ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు.పూర్తివివరాలకు ఈ దిగువ తెలిపిన ఫొన్నంబర్లను సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఆర్మూర్ డిపో - 7396889496,బోధన్ డిపో -9154298729,నిజామాబాద్-1 డిపో- 9154298727, నిజామాబాద్-2 డిపో - 7396889496,బాన్సువాడ -9154298729, కామారెడ్డి డిపో-9154298729,=. M office -8639969647 లలో సంప్రదించాలని కోరారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పునఃనిర్మాణం పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్


నిజామాబాద్ ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర): సికింద్రాబాద్ జనరల్ బజార్ ప్రాంతంలో సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పునఃనిర్మాణం,విగ్రహ పునఃప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించడం జరిగింది. పునఃనిర్మాణం అనంతరం ఆలయం మరింత వైభవంగా, శోభాయమానంగా దర్శనమిస్తోంది. భక్తుల భారీ సమక్షంలో జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ "శ్రీ వాసవి అమ్మవారి ఆలయం శతాబ్దాల చరిత్రకు ప్రతీక. ఇలాంటి పురాతన దేవాలయాల పునర్నిర్మాణం మన సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు బలాన్నిస్తుంది. ఆలయాలు సమాజ ఐక్యతకు కేంద్రబిందువులు" అని పేర్కొన్నారు. అలాగే అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ



ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఊర లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

నారాయణపేట ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): నారాయణపేట మండలం జాజా పూర్ గ్రామంలో గురువారం ఊర లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహానికి వేద పండితులు ప్రాణ ప్రతిష్ఠ చేశారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక



అలంకారం చేసి పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ ఆడపడుచులు,మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.అనంతరం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకుంది

## ఇంటర్ పేరీక్షలకుముగ్గురు విద్యార్థులు గైర్హాజరు

ఊట్కూర్, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : ఊట్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన వార్షిక పరీక్షలకు రెండో రోజు గురువారం ద్వితీయ సంవత్సర తెలుగు పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లుఅధికారులు తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షకు 87 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ పరీక్షలకు 38 మంది విద్యార్థులకు గాను 100 శాతం మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరైనట్లుపరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ అంబాజీ, డిపార్ట్మెంటల్ అధికారి వెంకటేశ్వర్ నివాస్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రమేష్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దెబ్బతిన్న నరాలకు ఆధునిక శస్త్ర చికిత్స

- మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు
- యశోద హాస్పిటల్ వైద్యులు పి. ప్రకాష్

నిజామాబాద్ ఫిబ్రవరి 26:(విజన్ ఆంధ్ర ): ప్రమాదవశత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నట్లు యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ)వైద్యులు పి. ప్రకాష్ వెల్లడించారు. గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో మెడ, భుజాల గాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం. ఈ బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీతో చేతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయన్నారు . అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వలన గాయాలు కావడం చాలా సాధారణమన్నారు. ముఖ్యంగా ఈ నరాల గాయాలు యవ్వనంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు..ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ గాయాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు.ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యున్ని సంప్రదించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారన్నారు.సరియైన సమయంలో నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఫలితాలు రావడంలో చాలా తేడా ఉంటుందన్నారు.




ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలన్నారు .నరాల గాయాలు అయిన వ్యక్తుల చేతిలో కదలికలు ఉండకపోవడం,చేతిలో స్పర్శ లేకపోవడం దాని వలన చేయి చచ్చుబడినట్టుగా ఉండడం లేదా భుజము భాగం పని చేయకపోవడం , మోచేయి (ఎల్బో) మాత్రమే పని చేయకపోవడం , పూర్తిగా భుజం నుంచి చేతి వరకు పని చేయకపోవడం లాంటి రకరకాల ఇబ్బందులతో నరాల తీవ్రతని బట్టి లక్షణాలు ఉంటాయన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు చేతి కదలికలు లేకపోవడం స్పర్శ లేకపోవడం చచ్చుబడి పోయినట్లుగా ఉండడం ఉన్నప్పుడు చాలామంది వైద్యున్ని సంప్రదించడం లో జాప్యం చేస్తూ ఫిజియోథెరపీ చేయకుండా సరియైన సమయంలో వైద్యం తీసుకోకపోవడం వలన తగినంత ఫలితాలు చూడలేకపోతుంటామన్నారు. చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు నరాల శస్త్ర చికిత్సలు చేసే వైద్యులని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు,స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చున్నారు. చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని, తెగిన నరాలని జోడించడం కానీ లేదా తెగిన నరాలకి వేరే నరాలను జోడించడం, కండరాలను జోడించడం వల్ల టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.. బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ కారణంగా చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు.ఇలాంటి బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన వైద్యున్ని సంప్రదించి బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ కు తగిన వైద్యం తీసుకొవలన్నారు.ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ హైదరాబాద్ పాల్గొని పై పేర్కొన్న బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీపై అవగాహన కల్పించారు.

## పోక్సో చట్టం పైన అవగాహన అవసరం
### సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): పోక్సో చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా సవాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.రజని విద్యార్థులతో ప్రాథమిక హక్కులు మరియు విధుల గురించి మాట్లాడారు. అదేవిధంగా ఉచిత న్యాయ సేవలు మరియు నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 1500 గురించి అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం మరియు ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో వనపర్తి జట్టు విజయం
### కబడ్డీ సభ్యులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందనలు



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సీఎం కప్ 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో వనపర్తి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా విజేత జట్టు సభ్యులు గురువారం కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జట్టు సభ్యులను అభినందించి, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడం వనపర్తి జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. కబడ్డీ క్రీడాభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పనలో జిల్లా పరిపాలన తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాగా గతేడాది మూలమల్ల కబడ్డీ బృందానికి రూ. 3.50 లక్షలతో కలెక్టర్ తన నిధుల నుంచి మ్యాట్ ఇప్పించిన విషయం తెలిసిందే. జట్టు సభ్యులు మాట్లాడుతూ, గత సంవత్సరం నుంచి ములమల్ల గ్రామంలో కబడ్డీ సాధనకు అవసరమైన సదుపాయాలు కల్పించినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తాము రాష్ట్ర స్థాయిలో విజయం సాధించగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ సుధీర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కురుమయ్య, పద్మా రెడ్డి, కోచ్‌లు, క్రీడాశాఖ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తు
### పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాల వద్ద గురువారం పోలీస్ భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ జానకి పరిశీలించారు. రెండవ సంవత్సరం (సెకండ్ ఇయర్) పరీక్ష నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో, మహబూబ్‌నగర్ టౌన్‌లోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించారు. జిల్లా ఎస్పీ పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయడం, అనధికార వ్యక్తులు గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకోవడం, మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై కఠిన నిబంధనలు పాటించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష సమయాల్లో




ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకునేలా సహకరించాలని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని, అపోహలు లేదా రూమర్లు నమ్మవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్జామ్ ఫియర్ నీ డియర్ అనుకోవాలి
### ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్




జన్నారం, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : ఎగ్జామ్ ఫియర్ ని డియర్ అనుకోవాలని ప్రముఖ కౌన్సె లింగ్ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్ విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు దగ్గర వ స్తున్న సందర్భంగా పిల్లల్లో ఒత్తిడి, భయం పెరిగి ఆందోళన చెందుతారన్న ఉద్దేశ్యంతో గురువారం రోజున జన్నారం మండలకేంద్రంలోని బాలికల ఉ న్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ ప్రకా ష్ బానావత్ మాట్లాడుతూ ఈ పరీక్షల భయాన్ని దూరం చేసుకోవాలంటే ఎగ్జామ్ ఫియర్..నీ డియర్ అనుకోవాలని అప్పుడే ఎలాంటి భయాందోళనల కు గురికాకుండా పరీక్షలను విజయవంతంగా రా స్తారని అన్నారు. విద్యార్థులు పరీక్షలు ఆనందంగా రాయాలంటే ప్రధానంగా 4 చిట్కాలు పీస్, ప్లాన్, ప్రిపరేషన్, ప్రజెంటేషన్ ను పాటించగలిగితే ఒత్తిడి లేకుండా అద్భుతంగా రాస్తారని ఆయన తెలిపారు . మనస్సు ప్రశాంతంగా ఉంచుకొని ఇతరులతో పో లికలు చేసుకోకుండా సమయ ప్రణాళిక, విషయ ప్రణాళిక సంసిద్ధతను ఏర్పరచుకొని పరీక్ష గదిలో మంచి ప్రదర్శన ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోళ్ళ రామన్న, ఉపాధ్యాయునీపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

- ప్రతి పోలీస్ స్టేషన్‌లో విలేజ్ హిస్టరీ షీట్స్ అప్డేట్ చేయాలి
- నైట్ పెట్రోలింగ్ లో నాణ్యత పెంచాలి
- చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు
- ఎన్‌ఫోర్స్‌మెంట్ వేగవంతం చేయాలి
- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డి. జానకి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ): రోడ్డు ప్రమాదాలు ఆర్థిక నేరాలు ఆన్లైన్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయలేరు జిల్లా ఎస్పీ డి జానకి పోలీస్ అధికారులను ఆదేశించారు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా ఎస్పీ డి.జానకి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల స్థితిగతులు, పెండింగ్ కేసుల పరిష్కారం, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు




చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా చట్టపరమైన బలమైన ఆధారాలు సమర్పించాలని సూచించారు. బాధితులకు న్యాయం అందేలా త్వరితగతిన కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను చేధించాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్లలో విలేజ్ హిస్టరీ షీట్స్‌ను అప్డేట్ చేయాలని, గ్రామాల వారీగా నేర చరిత్రపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను తెలుసుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నైట్ బీట్ మరియు పెట్రోలింగ్ విధులను మరింత సమగ్రంగా నిర్వహించాలని, సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధితులకు తిరిగి అందించాలన్నారు. చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. అంతేకాకుండా సిబ్బంది సమస్యలను సమయానికి పరిష్కరించేందుకు ఎస్‌ఐలు సరైన విధంగా ఎండార్స్ చేసి ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చీదీ రత్నం, డీఎస్పీలు, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి సీఐలు, అప్పయ్య, అయిజజుద్దీన్, కమలాకర్, రామకృష్ణ, ఆర్‌ఐలు, కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేనపార్టీ సిద్ధాంతాలు ఆశయాలకుకట్టుబడిపనిచేద్దాం
### జనసేన ఇన్చార్జి రాష్ట్ర యువజన హడ్ హాకు సభ్యుడు కమిటీ సభ్యుడు మణికంఠ గౌడ్




నారాయణపేట, ఫిబ్రవరి 26(విజన్ ఆంధ్ర):జనసేన పార్టీ సిద్ధాంతాలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా కృషి చేద్దామనినారాయణపేటనియోజక వర్గం లో జనసేన పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేట జిల్లా వివిధ నియోజక వర్గ మండలాల్లో జనసేనపార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలమేరకు మహబూబ్ నగర్ పార్లమెంటరీ ఇంచార్జ్ ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు క్రియాశీల సభ్యత్వాలులో నారాయణ పేట సత్యనారాయణ చౌరస్తా దగ్గరలో గల వినాయకుడి దేవాలయం పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమి కార్యక్రమం ఒక మహోన్నతమైన కార్యక్రమం దేశంలో ఎక్కడ లేని విధంగా పార్టీ కోసం పని చేసే జనసైనికులకు అనుకోకుండా ఆపద జరిగిన మృతి చెందిన సమయంలో వాళ్ల కుటుంబ సభ్యులకు ఎంతో కొంత ఆసరాగా ఉండాలని మేలు జరగాలని ఈ ఉద్యమి సభ్యత్వాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.ప్రతి జనసైనికుడు సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల రూపాయలు ఇన్స్యూరెన్స్ ఆ కుటుంబానికి ఇవ్వడం జరుగుతుంది. ఆక్సిడెంట్ లో చిన్న చిన్న గాయాలు తగిలితే 2 లక్షల వరకు జనసైనికుడి ఆస్పత్రి ఖర్చులు ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరు జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చిన వారు పార్టీ సభ్యత్వం తీసుకోవాలని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమి సభ్యత్వ తీసుకువెళ్తామన్నారు. ఈ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నేటి నుండి మార్చ్ 10 వ తేదీ వరకు ఉంటుంది ఈ సభ్యత్వాలను చేసే వాలంటీర్లకు లింక్ ఇచ్చినట్లు తెలిపారు. అధినేత పవన్ కళ్యాణ్ఒక గొప్ప ఆలోచనతో మూడు పేర్లతో నామకరణం చేశారని అన్నారు. ఉద్యమి అంటే సభ్యత్వం తీసుకునే వారు సాధక్ అంటే సభ్యత్వం చేసే వారిని ప్రదాత అంటే పార్టీకి బలంగా అన్ని విధాలుగా పార్టీ కోసం పని చేసే వారిని ఇలా మూడు రకాలుగా మా అధినేత నామకరణం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన జనసేన నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్లు నరికిన పెద్ద బాలప్పపై కఠిన చర్యలు తీసుకోవాలి
### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్




ఊట్కూర్, ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర): ఊట్కూర్ మండల పరిధిలోని పెద్ద పోర్ల గ్రామ శివారులో రైతు మద్దెల బండ బాలప్ప తన వ్యవసాయ పొలం సమీపంలో ఉన్న 40 ఈత చెట్లను నరికి వేయడం దారుణమని తక్షణమే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని బిజ్వార్ లో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈత చెట్లు నరికి వేయడమంటే కల్లు గీత కార్మికుల పొట్ట కొట్టడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఈత చెట్లు నరకడం చట్టరీత్యా నేరమని తక్షణమే సంబంధిత శాఖ అధికారులు విచారణ చేపట్టి ఈత చెట్ల నరికివేతకు కారకుడైన పెద్ద బాలప్పపై కఠిన చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు ఆంజనేయులు గౌడ్, శివయ్య గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం

ఖమ్మం, ఫిబ్రవరి 25 (విజన్ ఆంధ్ర): పాలేరు నియోజకవర్గ క్రికెట్ ప్రేమికులకు పండుగలాంటి వార్త! ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. మార్చి 1వ తేదీ నుంచి ఏదులాపురం కరుణగిరిలోని కేంద్రీయ విద్యాలయం రోడ్డు మైదానంలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే ఈ మెగా టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఎనిమిది ఓవర్ల పోరు.ఈ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా 8 ఓవర్ల ఫార్మాట్‌లో సాగనున్నాయి. పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన జట్లు పాల్గొని తమ సత్తా చాటాలని నిర్వాహక కమిటీ ఆహ్వానం పలుకుతోంది. టోర్నీలో విజేతలుగా నిలిచిన జట్లకు భారీ నగదు పురస్కారాలను ప్రకటించారు. ప్రథమ విజేతకు రూ. 25,000, ద్వితీయ విజేతకు రూ. 15,000 మరియు తృతీయ విజేతకు రూ. 10,000 నగదు బహుమతులు అందజేయనున్నారు.క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తి.ఈ పోటీలలో పాల్గొనే జట్లు రూ. 799 ఎంట్రీ ఫీజుగా చెల్లించాలని, ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. మ్యాచ్ ప్రారంభానికి 30 నిమిషాల ముందే జట్లు మైదానానికి చేరుకోవాలని, అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఆసక్తి గల జట్లు ఇతర వివరాల కోసం పి. సంపత్ (9912189317), జి. శ్రీకాంత్ (9908858329), నాయుడు (9490025982), పవెల్ (9100545354) నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఏదులాపురం ప్రాంత క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడాకారులను ఉత్సాహపరచాలని కరుణగిరి యూత్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## హిందుత్వ" సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్
### పేట జిల్లా కేంద్రంలో వీరసావర్కర్ వర్ధంతి వేడుకలు

నారాయణపేట రూరల్ ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్ అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ చౌరస్తాలో వీరసావర్కర్ వర్ధంతి వేడుకలను విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌరస్తాలో ఉన్న సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీర సావర్కర్ 1883 సంవత్సరం నాసిక్ సమీపంలోని భాగూర్ గ్రామంలో జన్మించాడన్నారు. వీర సావర్కర్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, రాజకీయ నాయకుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ కార్యకలాపాలు చేశాడని తెలిపారు. అభినవ



భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించాడనీ పేర్కొన్నారు. బ్రిటిష్ కు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు. వీర సావర్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో మురళీ భట్టడ్, రవికుమార్ గౌడ్, అరవింద్, కదుదాస్ ప్రవీణ్, శ్రవణ్, మ్యాతరి ఆకాష్, చక్రి, భోగం అన్వేష్, గిరీష్, బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల భూదాన్ భూములపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరణ

ఖమ్మం, ఫిబ్రవరి 25 (విజన్ ఆంధ్ర): హైకోర్టు ఆదేశానుసారమే ప్రభుత్వ భూమిని కాపాడాం హైకోర్టు లో వేసిన లంచ్ మోషన్ కూడా హైకోర్టు తిరస్కరించింది.స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల వారు భూదాన్ భూములను ఆక్రమించారు.డబ్బులు తీసుకొని, భూ మాఫియా ఆక్రమణకు సహకరించింది. రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాంలి ప్రజా అవసరాల నిమిత్రమే భూదాన్ భూమిని వినియోగిస్తాం అర్హులైన పేదలను ఆదుకొని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం

# ఆస్పత్రిలో పనిచేసే సిబ్బందికి బయోమెట్రిక్ తప్పనిసరి

**ఎం సి హెచ్ లో అందుబాటులో ఉన్న వెంటిలెటర్ సదుపాయాన్ని సద్వినియోగపరచాలి**
**జీ జీ హెచ్ లో సిటీ స్కాన్ విభాగాన్ని త్వరితగతిన అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎం సి హెచ్ లలో రోగులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) మరియు ఎంసిహెచ్ లను సందర్శించి వాటి పరిధిలో నిర్మాణంలో ఉన్న పలు విభాగాలను పరిశీలించారు. జీజీహెచ్ ప్రాంగణంలో సదరం శిబిరం నిర్వహణ కోసం నిర్మిస్తున్న భవన పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ నూతన సదరం క్యాంప్ భవనాన్ని మోడల్ భవనంగా తీర్చిదిద్దాలని అందుకు తగ్గట్టుగా అక్కడికి వచ్చే వికలాంగులకు తగ్గ ఏర్పాట్లు చేయాలని, మంచి వైద్య సౌకర్యాలతో పాటు మౌలిక వసతులు కూడా కల్పించాలని ఆదేశించారు. అలాగే సీటీ స్కాన్ యంత్రం నిర్వహణ కోసం నిర్మాణంలో ఉన్న భవనం పనులను కూడా తనిఖీ చేసి, పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా భవనాల్ని అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ సౌకర్యాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సిటీ స్కాన్ కోసం రోగులు చాలా దూరం వెళ్లవలసి వస్తుందని, దీన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తే ప్రజలకు చాలా దూరాభారం తగ్గడమే కాకుండా, సౌకర్యవంతంగా ఉంటుందని ఆదేశించారు. అదేవిధంగా జీజీహెచ్ ఆవరణలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి, పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. జీజీహెచ్‌లో పనిచేస్తున్న అందరూ ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రోజు బయోమెట్రిక్ హాజరు నివేదికలను సమర్పించాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణతో సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు.

ఎం సి హెచ్ లో చిన్న పిల్లల వార్డు తనిఖీ

ఎం సి హెచ్ లోని చిన్నపిల్లల వార్డును తనిఖీ చేసిన కలెక్టర్ పిల్లలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అత్యవసర సమయంలో వినియోగించడానికి అందుబాటులో ఉన్న వెంటిలేటర్ సదుపాయం పనిచేస్తుందా లేదా అని ఆరా తీశారు. వెంటిలేటర్ పనిచేస్తుందని సిబ్బంది బదులు ఇవ్వగా, స్వయంగా కలెక్టర్ వెంటిలేటర్ సౌకర్యాన్ని దగ్గరినుండి పరిశీలించారు. అత్యవసర నిమిత్తం ఆస్పత్రికి వచ్చే చిన్న పిల్లలకు వెంటిలేటర్ సద్వినియోగ పరచాలని ఆదేశించారు. అదేవిధంగా పోషకాహారం లోపంతో ఉండే చిన్నారులను సిఫారసు చేసే ఎన్ ఆర్ సి విభాగాన్ని పరిశీలించి అక్కడ చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.

నూతన ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనుల సందర్శన

వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. నూతన హాస్టల్ భవనంలో విద్యార్థులకు కల్పించే సదుపాయాలను పరిశీలించారు. మార్చి 10వ తేదీ కల్లా భవనాన్ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చివరి దశలో ఉన్న నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ మల్లికార్జున్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సీతక్క



ములుగు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని హరిత హోటల్ లో ఎస్ ఎస్ తాడ్వాయి మండల పరిధిలోని 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి / షాది ముభారక్ చెక్కులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కేటీఆర్



ఖమ్మం అర్బన్ ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర): ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో గూడు కోల్పోయిన బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు పరామర్శించారు.వెలుగుమట్ల భూదాన్ భూముల్లో సుమారు 800 కుటుంబాలకు చెందిన బడుగు వర్గాల వారు కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం గడుపుతున్నారు. పేదల గుడిసెలు నేలమట్టం కావడం తెలిసిందే.ఈ దృష్ట్యా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ గురువారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర ప్రముఖులతో కలిసి వెలుగుమట్లకు వచ్చి నేలమట్టమైన గుడిసెలను పరిశీలించారు.కేటీఆర్ తదితర ప్రముఖులు బాధితులతో కలిసి నేలపై కూర్చుని తమ సంఘీభావం తెలిపారు.ఆ తర్వాత సీక్వెల్ సమీపాన అంబేద్కర్ భవనంలో నిర్వాసితుల శిబిరాన్ని కేటీఆర్ తదితర నాయకులు సందర్శించి బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని భరోసానిచ్చారు, విలేకరులతో మాట్లాడారు.

## బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థిని వసంతకు ఘన నివాళి



విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 26 ( బాసర ప్రతినిధి ) : నిర్మల్ జిల్లా:- బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం- బాసర క్యాంపస్‌లో బుధవారం జరిగిన సంఘటన ఆత్మహత్యకు పాల్పడిన ఈ.1 విద్యార్థిని ఆర్. వసంత మృతి పట్ల విశ్వవిద్యాలయం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. గురువారం రోజున క్యాంపస్‌లో విద్యార్థిని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సంతాప సభ నిర్వహించారు.

శ్రద్ధాంజలి మరియు మౌనం ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓ.ఎస్.డి ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్, ఇతర అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంతకు నివాళులు అర్పిస్తూ అందరూ ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.

ధైర్యంగా ఉండాలని ఉపకులపతి పిలుపు : శ్రద్ధాంజలి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ... ఒక ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థినిని కోల్పోవడం విశ్వవిద్యాలయానికి తీరని లోటు. సమస్యలు ఏవైనా సరే, ప్రాణాలు తీసుకోవడం పరిష్కారం కాదు. విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. మీకు ఏవైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు అధ్యాపకులకు లేదా కౌన్సిలర్లకు చెప్పుకోవాలి. మేము ఛార్జ్ తీసుకున్నప్పటినుంచి ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ వహిస్తున్నామని, అందరూ ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి జీవించినప్పుడు ఇలాంటి సంఘటనలకు చోటుండదని అన్నారు. భగవంతుడు ఆ అమ్మాయి కుటుంబానికి మనస్తైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఎం.ఎస్.డి ప్రొఫెసర్ ఇ. మురళీధర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఒత్తిడికి లోనవ్వకుండా ఒకరికొకరు తోడుగా ఉండాలని, ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని కోరారు. విశ్వవిద్యాలయంలోని వెల్నెస్ సెంటర్ విద్యార్థులకు అందుబాటులో ఉందని, విద్యార్థులకు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వారితో పంచుకుంటే తగిన పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్ డాక్టర్ హ ఎస్.విఠల్, శీలంశేఖర్, డాక్టర్ జి నాగరాజు, టి మధుసూదన్ రెడ్డి, డాక్టర్ బి విజయ్ కుమార్, డాక్టర్ ఎస్ రణధీర్, డాక్టర్ మధుసూదన్ రావు, బి శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతక్క సమక్షంలో బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ములుగు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తాడ్వాయి మండలం లోని నార్లపూర్ గ్రామంలో రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలో , సర్పంచ్ తోలెం కృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు. బిఆర్ఎస్ , బీజేపీ పార్టీల నుండి చేరిన వారి పేర్లు. కొమ్మినేని రమేష్ , మొక్క నరేందర్ సీనియర్ నాయకులు, పోతూ రాజు కుమార్ , గంట మల్లేష్ , కత్తూరి రాజు , కుంచాల భిక్షపతి , రవి , కడవిని నాగరాజు , ఒడ్డేరి సురేష్ , మేర కొమురయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , నార్లపూర్ సర్పంచ్ తోలెం కృష్ణ తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీ జానకిని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ డిప్యూటీ మేయర్





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ): మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి మేయర్, డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన గుమ్మాల మమతా ,మారేపల్లి సురేందర్ రెడ్డిలు గురువారం జిల్లా ఎస్పీ జానకి పోలీస్ జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ డిప్యూటీ మేయర్లు ఎస్పీకి పూలగుచ్చం అందించారు. ఎస్పీ మేయర్ డిప్యూటీ మేయర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి నూతనంగా ఎన్నికైన మహబూబ్ నగర్ మేయర్ గుమాల మమత శ్రీనివాస్ ముదిరాజ్ ,డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డిలను శాలువాతో సన్మానించారు

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం - డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ ప్రకారం గా ఇస్తామని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్లో బండమీదిపల్లి,బుడగ జంగం కాలనీ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించుకున్న ఇండ్లను లబ్ధిదారుల కలిసి ప్రారంభించి గృహప్రవేశం చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ 11వ డివిజన్ బండమీదిపల్లిలోని బుడగ జంగం కాలనీలో రాజు ,లక్ష్మమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు .ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలు సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటున్నారని అన్నారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రజలకు ఆశ్రయంగా నిలుస్తున్నాయని అన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇండ్లు డబ్బు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు కృషి చేస్తాను అని డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 30వ కార్పొరేటర్ గిరి గౌడ్, డీలర్ శ్రీనివాసులు, బుచ్చన్న, ఆంజనేయులు, వెంకటస్వామి, తిరుపతియ్య గౌడ్, గంగ యాదవ్, రాములు,మహేందర్, శ్రీను,రాజు, రామచందర్, ఇప్పలి రాజు, నవీన్, మహేష్ నాయక్, కాశీమ్, పెద్దలు, ముఖ్య నాయకులు, నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జమ్ములమ్మ,పరశు రామ స్వామి దేవస్థానం

**హుండీ లెక్కింపు ఆదాయం రూ.22,85,518**



గద్వాల ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిషేడ్ లో వెలసిన శ్రీ జమ్ములమ్మ పరుశరామ స్వామి దేవస్థానంలో గురువారం రోజున దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి , ఆలయ కార్యనిర్వాహణాధికారి.ఆర్.పురేందర్ కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ ,సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తుల సమక్షంలో శ్రీ జమ్ములమ్మ,పరశు రామస్వామి వారి జాతర-2026 సం. అనంతరం నాలుగు వారములకు సంబంధించి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమం యందు నాలుగు వారములకు గాను మొత్తం హుండీ ఆదాయం రూ.22,85,518 /-అక్షరాల ఇరవై రెండు లక్షల ఎనభై ఐదు వేలా ఐదువందల పద్దెనిమిది రూపాయలు ఆదాయం వచ్చినదని, హుండీ లెక్కింపు యందు మిశ్రమ వెండి- 000- 510- 000 వచ్చినదని, మిశ్రమబంగారం ఏమియు రాలేదని తెలిపారు. ఇదే సందర్భంలో గత సంవత్సరం జాతర- 2025 సం. సందర్భంలో ఆరు వారంలకు గాను హుండీ ఆదాయం రూ.27,78,778 /- లు వచ్చినదని ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆర్ పురంధర్ కుమార్ తెలియజేశారు.

## కుమ్మెర ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి -సిపిఎం, బీఎల్పీ ఆధ్వర్యంలో నిరసన



సిద్దిపేట ప్రతినిధి (విజన్ ఆంధ్ర), ఫిబ్రవరి 26: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న దారుణ ఘటనపై నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్‌లో సిపిఎం, బీఎల్పీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిటియు సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల కనకయ్య, బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బెట ఆనంద్ మాట్లాడారు. అగ్రకుల అహంకారంతో బీసీ దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మృతి చెందేలా చేసిన బాధ్యులపై హత్య కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కుల ఆధారిత దాడులు, దురంకార హత్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే కుమ్మెర ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాల్సిందేనని అన్నారు. బాధిత కుటుంబానికి చెందిన గణేష్, చంద్రకళలకు ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలని కోరారు.

ఈ కేసులో సంబంధం ఉన్న వారందరిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలవంచ కుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఎల్పీ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి ఆంజనేయులు, సిటియు జిల్లా నాయకులు చింతల వెంకయ్య, ఎర్ర మల్లేశం, దుబ్బ కనకయ్య, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేందుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు పుష్పగుచ్ఛాలను అందించారు. జిల్లా కలెక్టర్ గా కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్ గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## ఇన్పుట్ డీలర్లకు సర్టిఫికెట్స్ అందచేసిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధ్యక్షతన బుధవారం డి ఎ ఈ యస్ ఐ ప్రోగ్రాం శిక్షణ పూర్తి చేసిన 120 ఇన్పుట్ డీలర్లకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.ఈ 2023-24 బ్యాచ్ లో బిచ్కుంద నుండి 40 డీలర్లు, బాన్సువాడ నుంచి 40 డీలర్లు ,ఎల్లారెడ్డి నుంచి 40 డీలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ ఆప్ పైన రైతు బీమా పైన ఏ డి ఎ, యం ఎ ఒలను సమీక్ష చేయడం జరిగినది.వీటిలో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు సంబంధించిన డెత్ సర్టిఫికెట్స్ , పోలీస్ ఫైనల్ రిపోర్ట్స్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ ను వివిధ శాఖలకు పంపి తద్వారా రైతు బీమా క్లెయిమ్స్ ను రైతులకు త్వరగా బీమా సొమ్ము అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ, డిపిఓ, ఆత్మా, డి ఏ ఈ ఎస్ ఐ ఫెసిలిటేటర్ ,ఏడిఏ, ఎం ఏ ఓ, ఏ ఓ( టి) లు , మినిస్టీరియల్ స్టాఫ్ , డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన కూన వనిత సంతోష్ -కార్యక్రమానికి హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి విజన్ ఆంధ్ర బ్యూరో ( ఫిబ్రవరి 26): సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా కూన వనిత సంతోష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు. చైర్మన్ ఛాంబర్ లో పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి కుర్చీలో ఆసీనులు అయ్యారు. ఈ సందర్భంగా సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, బ్లాక్ ప్రెసిడెంట్ రఘు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పట్టణంలోని రాజకీయ నాయకులు,పుర ప్రముఖులు,అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కూన వనిత సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో చైర్మన్ పదవిని కట్టబెట్టిన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంగారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా ప్రతీక్ జైన్



నారాయణపేట , ఫిబ్రవరి 26(విజన్‌ఆంధ్ర): నారాయణపేట జిల్లా కొత్త కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారి ప్రతీక్ జైన్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో సమావేశమై ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నారు. 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ప్రతీక్ జైన్ పరిపాలనలో సమర్థత, నిబద్ధత కలిగిన అధికారిగా గుర్తింపు పొందారు. గతంలో ఆయన భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేశారు. తరువాత వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా సేవలందిస్తూ పరిపాలనలో తన ప్రతిభను చాటుకున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఇవ్వనున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రతీక్ జైన్ నాయకత్వంలో నారాయణపేట జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగంచేసుకోవాలి

ఊట్నూర్, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిచెందాలని తిప్రాస్ పల్లి సర్పంచ్ విజయలక్ష్మి నరసింహ అన్నారు. గురువారం ఊట్నూర్ మండల పరిధిలోని తిప్రాస్ పల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ ఆర్థిక అక్షరాస్యతపై క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు బ్యాంకు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలన్నారు. ప్రజలు బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఈ-కేవైసీప్రాధాన్యత, నామినీ క్లెయిమ్ విధానం గురించి అవగాహన కలిగి ఉండాలని ఉండాలన్నారు. సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి బీమా పథకాల తెలుసుకోవాలన్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ చాంద్ సుల్తానా, గ్రామీణ నీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్, ఏఈఓ ప్రశాంతి బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆకలి తీర్చిన ఎంపీ రవిచంద్ర



ఖమ్మం, ఫిబ్రవరి, 26 ( విజన్ ఆంధ్ర ): ఖమ్మం నగర శివారు వెలుగు మట్లలోని భూదాన్ బోర్డ్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసెలు, నిరాశ్రయులైన బాధితుల పరామర్శ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఖమ్మం పర్యటనకు విచ్చేశారు. యువనేత కేటీఆర్ కు తమ గోడు వెళ్లబోసుకునేందుకు.. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు వెలుగుమట్ల లో నిరాశ్రయులైన బాధితులు తమ గుడిసెల వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కేటీఆర్ పర్యటన లో స్వల్ప ఆలస్యం అవ్వడంతో బాధితులంతా ఆకలి, దప్పికతో అలమటిస్తున్నారు. పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అప్పటికప్పుడు సుమారు 600 మంది బాధితులకు భోజనాలు, మంచినీటి సదుపాయం కల్పించారు. సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులు భోజనాలు లేక అలమటిస్తున్న తరుణంలో ఘటనా స్థలిలో భోజనాలు ఏర్పాటు చేసిన ఎంపీ రవిచంద్రకు ఋణపడి ఉంటామని బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖమ్మంలో దాతల భూములపై డేగకన్ను.



ఖమ్మం, ఫిబ్రవరి 25 ( విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో పేదల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని, బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కనికరం లేకుండా నేలమట్టం చేస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. గురువారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు, రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను కాజేయాలని చూస్తున్న అధికార పక్ష నేతల కుట్రలను వారు తీవ్రంగా ఎండగట్టారు. దశాబ్దాల క్రితం దాతలు పేదల నివాసాల కోసం దానంగా ఇచ్చిన భూముల్లో చిన్నపాటి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న అమాయక ప్రజలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వెళ్లి పంచనామాలు చేసి, వారి నుంచి ఆధార్ కార్డులు లాక్కొని, కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వకుండానే రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు అనక రోడ్డున పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా అధికారుల్లో కనీస మానవత్వం లోపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ కమీషన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

**అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి**
**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



ములుగు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి మేడారం లోని హరిత హోటల్ లో మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ నిర్మాణం, గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై జిల్లాస్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించాలని అన్నారు. పూర్తయిన ఇండ్లకు డబ్బులు చెల్లించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఆదివాసి పూజారులతో సమావేశాలు నిర్వహించి వారి సూచన సలహాలు మేరకు పటిష్టమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని, మేడారం రహదారుల డివైడర్ మధ్య భాగంలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అదేవిధంగా జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా చూడడం కోసం జంపన్న వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం కోసం నిపుణులతో సర్వే నిర్వహించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ల వద్ద ప్రజల సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్ వద్ద భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, ఘాట్ వంటి వాటికి అవసరమైన మేర మరమ్మతులు చేయించాలని అన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారికి మరమ్మతులు జరిపించాలని మంత్రి ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జిల్లాలో నాలుగు పుష్కర ఘాట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించే విధంగా చూడాలని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో కూలీల సంఖ్య పెరిగే విధంగా చూడాలని ఈ పథకం ద్వారా గ్రామానికి అవసరం అయ్యే పనులను ఎంపిక చేయాలన్నారు. అంతకుముందు మంత్రి సీతక్క ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని హరిత హోటల్ లో ఎస్ ఎస్ తాడ్వాయి మండల పరిధిలోని 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి / షాది ముభారక్ చెక్కులను దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ



నారాయణపేట, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లోని ఆర్మడ్ రిజర్వ్ ఏ ఆర్ పోలీసు సిబ్బంది మరియు హోం గార్డులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తమ సర్వీస్ కు సంబంధించి సమస్యలు, హెడ్ క్వాటర్స్ లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు తదితర సమస్యలు, సూచనలు, రోజువారి విధి నిర్వహణ అంశాలను స్వయంగా విన్న ఎస్పీ, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మరియు హోం గార్డుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగలు మరియు ఎన్నికల సమయంలో వీరి సేవలు అత్యంత ప్రధానమని అన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాల వంటి అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని, అలాగే తమ తల్లిదండ్రులను ఫ్యామిలీని బాగా చూసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. హోం గార్డులు కూడా పోలీసు కుటుంబంలో భాగమేనని, వారి సేవలు అమూల్యమని ఎస్పీ ప్రశంసించారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ తప్పనిసరి ఉండాలని స్పష్టం చేశారు. ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో ఆర్మడ్ రిజర్వ్ అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఆఫీస్ సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్.ఎస్.ఐ లు శ్వేత, కృష్ణ చైతన్య, శివన్న, ఏ ఆర్ ఎస్ ఐ లు, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు, మరియు హోమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకి పోలీసులు ఘటనపై వెంటనే స్పందించిన పేట రూరల్ పోలీసులు



నారాయణపేట, ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర) : నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటకొండ గ్రామంలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనపై గురువారం పోలీసులు తక్షణమే స్పందించి ఘటన స్థలంలోనే కేసు నమోదు చేశారు. కోటకొండ గ్రామానికి చెందిన మూడింట్ల కృష్ణ (తండ్రి: వెంకటప్ప)కు చెందిన టీఎస్ ఓ జి యు ఏ 4941 నంబర్ గల ఆటోను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టి కాల్చివేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలిసిన వెంటనే రూరల్ ఎస్సై రాముడు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడితో మాట్లాడి వివరాలు సేకరించారు. బాధితుడి నుంచి పిటిషన్ స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగింది. ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రాముడు తెలిపారు. ఆటోకు నిప్పు పెట్టిన వ్యక్తులను త్వరలోనే గుర్తించి పట్టుకుని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆస్తుల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

# షాద్‌నగర్‌లో అత్యాధునిక 'శారదా ఫెర్టిలిటీ సెంటర్' ప్రారంభం

## షాద్ నగర్ వైద్య రంగంలో మరో మైలురాయి

**ముఖ్య అతిథులుగా వేరువేరుగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లు, మున్సిపల్ చైర్మన్ బస్వవేశ్వర్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 26(విజన్ ఆంధ్ర): సంతానలేమి సమస్యతో బాధపడుతున్న దంపతులకు భరోసానిస్తూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన శారదా ఫెర్టిలిటీ సెంటర్ ను షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పలు క్యాబిన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తో పాటు పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రముఖ రాజకీయ నాయకులు, డాక్టర్స్ హాజరయ్యారు.

అత్యాధునిక సాంకేతికత – తక్కువ ఖర్చు: ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ లాంటి పెరుగుతున్న పట్టణాల్లో ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు రావడం శుభపరిణామమని అన్నారు. మారుతున్న జీవనశైలి, ఒత్తిడి కారణంగా నేడు చాలా మంది దంపతులు సంతాన సమస్యలతో సతమతమవుతున్నారని, వారికి ఈ సెంటర్ ఒక వరప్రసాదంలా మారుతుందని ఆకాంక్షించారు. గతంలో ఇలాంటి చికిత్సల కోసం హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు అదే స్థాయి వైద్యం తక్కువ ఖర్చుతో స్థానికంగా అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.

పలు ఆసుపత్రుల కలయికతో నూతన ఒరవడి : షాద్‌నగర్‌లోని పలువురు ప్రముఖ వైద్యుల సమన్వయంతో, వివిధ ఆసుపత్రుల ఉమ్మడి భాగస్వామ్యంతో ఈ నూతన ఫెర్టిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం విశేషం. వైద్య రంగంలో ఈ తరహా కలయిక నాణ్యమైన సేవలను ప్రజలకు చేరువ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. అనంతరం ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్లు శారద, విజయకుమారి, విజయలక్ష్మి రాథోడ్, చందన, కవిత, సాదియాలు సెంటర్ విశేషాలను వెల్లడిస్తూ.. సంతాన సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యమని, ఇక్కడ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ల్యాబ్స్, అత్యాధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా ఫీజులు నిర్ణయించామని వారు తెలిపారు. ఽఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వైద్య సిబ్బంది, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని సెంటర్‌లోని సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమేష్ బండారి, శ్రీనివాస్, విజయకుమార్, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, ఎం.డి.ఇబ్రహీం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



ఊట్నూర్, ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర) ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తిప్రాస్ పల్లి సర్పంచ్ విజయలక్ష్మి నరసింహ అన్నారు. గురువారం ఊట్నూర్ మండల పరిధిలోని తిప్రాస్ పల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ ఆర్థిక అక్షరాస్యతపై క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు బ్యాంకు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలన్నారు. ప్రజలు బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఈ-కేవైసీ ప్రాధాన్యత, నామినీ క్లెయిమ్ విధానం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి బీమా పథకాల తెలుసుకోవాలన్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్తలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ చాంద్ సుల్తానా, గ్రామీణ నీటి సరఫరా విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్, ఏఈఓ ప్రశాంతి బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మాకో రోబోటిక్ సిస్టమ్‌తో కేర్ శస్త్ర చికిత్సలు

**-250 మోకాలు-హిప్ మార్పిడి పూర్తి చేసిన కేర్ హాస్పిటల్స్**




హైదరాబాద్, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ అత్యాధునిక మాకో రోబోటిక్-అసిస్టెడ్ సిస్టమ్ సహాయంతో 250 మోకాలు, హిప్ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిందని కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ ఆర్థోపెడిక్స్ సీనియర్ కన్సల్టెంట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ గొట్టెముక్కల అశోక్ రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థోపెడిక్స్ సీనియర్ కన్సల్టెంట్స్ డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ వాసుదేవ జువ్వాడి లతోకలసి అయన మాట్లాడుతూ 250 రోబోటిక్ మోకాలు మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తి చేయడం మా అనుభవం, విశ్వాసానికి నిదర్శనం అన్నారు. కొల్లూరుకు చెందిన 70 ఏళ్ల విన్జమూరి వి.ఎస్.ఎస్.శర్మ రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారని తెలిపారు. సిద్ధిపేటకు చెందిన 65 ఏళ్ల ఎం.ఆర్.జి.రఘునాథం కూడా రెండు మోకాళ్ల మార్పిడి చేయించుకున్నారని తెలిపారు. బిహెచ్ఈఎల్‌కు చెందిన 57 ఏళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఇంటి పనులు చేయడమే కష్టమయ్యేదని, రోబోటిక్ శస్త్రచికిత్స తర్వాత త్వరగా కోలుకున్నట్లు తెలిపారు. క్లిష్టమైన కేసుల్లో కూడా రోబోటిక్ సహాయం వల్ల అధిక నియంత్రణ, ఖచ్చితత్వం లభిస్తుందన్నారు.

# రైతు భరోసా ఎప్పుడిస్తారు



నారాయణపేట , ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెట్టుబడుల కోసం ఇచ్చే రైతు భరోసా ఎప్పుడిస్తారు అని రైతులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రైతు భరోసా నిధులు విడుదల చేస్తాం అని చెప్పిన ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి ఎందుకు రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.క్యాబినెట్ సమావేశంలో రైతు భరోసా గురించి ఎందుకు చర్చ చేయలేదో తెలంగాణ రైతులకు సమాధానం ఇవ్వాలని అన్నారు.యాసంగి సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు పూర్తి అయిన కూడా రైతు భరోసా రాకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు.రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన రైతు భరోసా మరియు వృద్ధాప్య పింఛన్ సకాలంలో చెల్లించాలని కోరారు.ప్రభుత్వాలు ఈ రెండు పథకాలు నిరంతరం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

## గ్రామసభలో సర్పంచ్ నత్తి సంజీవ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (విజన్ ఆంధ్ర): గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని గొట్టుముక్కల గ్రామ సర్పంచ్ నత్తి సంజీవ్ అన్నారు. బుధవారం దోమకొండ మండలం గొట్టి ముక్కుల, (సీతారాంపూర్) గ్రామంలో గ్రామపంచాయతీలో నిర్వహించినా సభలో మాట్లాడారు. గ్రామంలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులం అందరం కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేసుకుందామని అన్నారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుందామని గ్రామస్థులకు సూచించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. గ్రామంలో సమస్యలు ఏమున్నప్పటికీ గ్రామపంచాయతీ దృశ్యం తీసుకురావాలని సమస్యను పరిష్కరించేందుకు అధికారులు సర్పంచ్ అందుబాటులో ఉంటారని అన్నారు. పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరగా ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. అధికారులు అధికారులు గైరాజారిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభకు ప్రతి ఒక్క శాఖ నుండి విధిగా హాజరు కావాల్సి ఉండగా కాకపోవడంపై ఆయన ఉన్నత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, విద్య, విద్యుత్, హెల్త్, ఐసిడిఎస్, రెవెన్యూ, ఐకెపి, వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ శాఖ అధికారులు హాజరయ్యారు. గ్రామ సభకు హాజరుకాని శాఖలపై నోటీసులు జారీ చేస్తామని మండల పరిషత్ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...

### జనగామ జిల్లా పేరును జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....

### జనగామ జిల్లా అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషించిన కలెక్టర్....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26,విజన్ ఆంధ్ర : ఈ నెల 27 న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ముందుండటమే కాక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని పేరుగాంచిన అధికారి రిజ్వాన్ బాషా షేక్. జనగామ జిల్లా కలెక్టర్ గా రిజ్వాన్ బాషా షేక్ రెండేళ్లు పూర్తి చేసుకుని జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈనెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్ తన విధి నిర్వహణలో అంకితభావం కలిగిన అధికారిగా పేరుగాంచారు. అక్షరాస్యతలో జోగులాంబ గద్వాల జిల్లా వెనకబడి ఉండడంతో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కలెక్టర్ ఈ ప్రాంతంలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించడమే కాక అన్ని రంగాల్లో గద్వాల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారనడంలో అతిశయోక్తి లేదు. జనగామ జిల్లా కలెక్టర్ గా సంక్షేమ పథకాల అమలులో చేసిన విశేష సేవలు, అందుకున్న పురస్కారాలు ఆయన ప్రతిభకు తార్కాణాలుగా చెప్పవచ్చు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ జిల్లాలో సాధించిన ప్రగతి, అందుకున్న పురస్కారాలు ఆయన నిబద్ధతకు కొలమానాలుగా చెప్పవచ్చు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ జిల్లాలో "మన జిల్లా – మన నీరు" అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి విజయవంతమయ్యారు. ఈ క్రమంలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2025, నవంబర్ 18న దిల్లీలో జరిగిన 6వ జాతీయ జల అవార్డుల కార్యక్రమంలో కేంద్ర



జల శక్తి శాఖ మంత్రి సీ. ఆర్. పాటిల్ చేతుల మీదుగా జల్ సంచాయ్ – జన్ భాగీధారీ 1.0 అవార్డు, అలాగే జల్ ప్రహరీ సమ్మాన్ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని సైతం అందుకున్నారు. అలాగే జనగామ జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అమలులో ప్రతిభ చూపినందుకు గాను 2025, అక్టోబర్ 9న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అందుకున్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు, ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి, సిబ్బందికి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఎన్నికల నిర్వహణను అధికారులు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించినందుకు గాను 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని 2026, జనవరి 25న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా పురస్కారాన్ని కూడా కలెక్టర్ పొందడం జరిగింది. దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో నిర్వహించిన చీూూ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) – 2024 సర్వేలో జనగామ జిల్లా విద్యార్థులు తృతీయ తరగతిలో 16వ స్థానం, ఆరవ తరగతిలో 35వ స్థానం, 9వ తరగతిలో 33వ స్థానం సాధించి, రెండు తెలుగు రాష్ట్రాల్లో కేవలం జనగామ జిల్లా విశిష్ట స్థానం సాధించడంలో విశేష కృషి చేసినందున 2025, సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను జనగామ జిల్లాలోని నిరుపేదలకు అందించేందుకు తరచు ఆయా ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటనలు చేసేవారు, వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించేవారు. జనగాం జిల్లాను రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ముందంజలో నిలబడేలా చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై రావడం గర్వకారణంగా భావించవచ్చు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంకు గట్టు మండలం ఎంపిక కావడంతో నిర్దేశించిన అంశాల్లో 100% లక్ష్యాలను సాధించేందుకు కొత్త కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెడతారని చెప్పవచ్చు. అలాగే జిల్లాను అన్ని రంగాల్లో ముందుండేలా ఇక్కడి ప్రజాప్రతినిధులను, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పారదర్శకమైన పాలనతో గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- ఆర్యభట జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ
- ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి యన్ యస్ యస్
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్పీ యం. రాజేష్ చంద్ర




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కామారెడ్డి పట్టణంలోని శ్రీ ఆర్యభట జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర సందర్శించి, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి, బందోబస్తు విషయంలో ఏమాత్రం అజాగ్రత్త వహించరాదని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలను సంబంధిత అధికారులు నిరంతరం సందర్శిస్తూ, నిశితంగా పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలు ముగిసే వరకు తేదీ 18-03-2026 వరకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి యన్ యస్ యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషిద్ధమని స్పష్టం చేశారు. అలాగే కేంద్రాల వద్ద నిషేధిత వస్తువులతో తిరగడం పూర్తిగా నిషేధించబడినట్లు హెచ్చరించారు. ముఖ్యంగా పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అందరూ సహకరించాలని కోరారు.

## గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న యువకుడు మృతి

**ద్విచక్ర వాహనాలు ఢీ కొని నయాన్ మృతి**
**కొడుకు మృతి పట్ల బాధలో ఉన్న కొడుకు అవయవ దానం చేసిన తండ్రి. శ్రీనివాస్**

భూపాలపల్లి జిల్లా ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారం మాస్ కాలనీ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనగా సింగరేణి ఉద్యోగి సురిమెళ్ళ శ్రీనివాస్ – తిరుమల దంపతుల ఏకైక కుమారుడు గ్రూప్స్ ప్రిపేర్ అవుతున్న క్రమంలో స్టేషనరీ కోసం బయటి షాప్ కు వచ్చి ఇంటికి వెళుతున్న క్రమంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనగా సురిమిళ్ళ నయాన్ (29) తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన వరంగల్లోని ప్రైవేట్ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ ఈ ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. కొడుకు



మృతి చెందిన బాధలు ఉండి కూడా నలుగురికి సహాయం చేయాలని మంచి ఉద్దేశంతో నయాన్ తండ్రి శ్రీనివాస్ కొడుకు అవయవాలను దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు . శ్రీనివాస్ సింగరేణి ఉద్యోగం చేస్తూ ఇతర పిల్లలకు క్రికెట్లో కోచింగ్ ఉచితంగా ఇచ్చి వారిని ఒక మంచి మార్గంలో ఉద్దేశంతో కూడా నలుగురికి సహాయం చేస్తూ ఉన్నాడు. నయన్ ల మృతికి మిత్రులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనై తమ సంతాపం తెలియజేశారు. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్న భూపాలపల్లి పోలీసులు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా – సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్

ముధోల్,ఫిబ్రవరి 26(విజన్ ఆంధ్ర ):గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని సర్పంచ్ షబానా బేగం ఏజాజోద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని 1వ వార్డ్ లో స్టానిక సర్పంచ్ ఆధ్వర్యంలో తాగునీటి సమస్య పరిష్కరించడంలో భాగంగా బోరు వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు నీటి సమస్య తలెత్తకుండా బోరు మోటారు వేయించడం జరిగిందని తెలిపారు. ఎల్లపుడు ప్రజల కొరకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్,వార్డ్ సభ్యులు నర్మదా గంగాధర్, నాజీయా అఫ్రోజ్ ఖాన్, కాలనీ వాసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 26,(విజన్ ఆంధ్రా); గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను దర్శించుకోవడానికి, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రాంతాల వారీగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పుణ్యస్నానాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. భక్తులకు వసతి, త్రాగునీరు, శాశ్వత, మొబైల్ టాయిలెట్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేపట్టిన పనులను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, పటిష్ట నిఘా ఉంచుతామని వివరించారు. భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు పూర్తి చేసుకునేలా పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపివో శ్రీనివాస్, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# బీజాపూర్ ఎన్‌కౌంటర్


## ఇద్దరు మావోయిస్టుల మృతి

చర్ల, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): చర్ల మండల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా, జైగుర్–దోడం అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. భైరామ్‌గఢ్ ఏరియా కమిటీకి చెందిన సాయుధ కేడర్ ఉన్నారనే నిఘా సమాచారంతో డి ఆర్ జి బృందం చేపట్టిన గాలింపు చర్యల్లో ఈ కాల్పులు జరిగాయి.

మరణించిన మావోయిస్ట్‌లను గుర్తింపు : మరణించిన వారిని భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ సభ్యులు హిచామి మద్దా, మంకి పోడియంగా గుర్తించారు. వీరిద్దరిపై ప్రభుత్వం రూ. 5 లక్షల రివార్డు ప్రకటించింది.

స్వాధీనం చేసుకున్న ఆయుధాలు : ఘటనా స్థలం నుండి ఒక ఎస్ ఎల్ ఆర్ రైఫిల్, ఒక ఇన్సాస్ రైఫిల్, 12 బోర్ గన్‌లు, హ్యాండ్ గ్రెనేడ్లు, డిటోనేటర్లు మరియు ఇతర మావోయిస్టు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.







హింసను వినండి జనజీవన స్రవంతిలో కలపండి: హింసను వీడి మావోయిస్టులు ప్రధాన స్రవంతిలో కలవాలని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో డి ఆర్ జి, సి ఆర్ పి ఎఫ్ , మరియు కోబ్రా దళాలు గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయి.

## మున్సిపాలిటీ సమస్యలను అధికారులు పరిష్కరించాలి

### రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖల మంత్రి డా. వాకిటి శ్రీహరి




ఆత్మకూరు(వనపర్తి)విజన్ ఆంధ్ర : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికంగా పరిష్కరించేందుకు అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖల మంత్రి డా. వాకిటి శ్రీహరి ఆదేశించారు.గురువారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో కొత్తగా ఎంపికైన వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సిబ్బందితో మంత్రి సమీక్ష నిర్వహించారు.ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్య, మంచినీటి సమస్య, పారిశుధ్యం సమస్యలు లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో సాయంత్రం 6.00 గంటలకు వీధి దీపాలు వెలగాలని, ఉదయం 6 గంటలకు ఆఫ్ కావాలని సూచించారు. మధ్యాహ్నం సమయంలో వీధి దీపాలు వెలగడం, రాత్రి వీధి దీపాలు వెలగకపోవడం వంటి సమస్యలు లేకుండా చూడాలని అందుకు అవసరమైన విద్యుత్ సామాగ్రి అడిగితే వెంటనే మంజూరు చేయిస్తానని అన్నారు. లో ఓల్టేజ్ ఇబ్బంది ఎక్కడ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఒక్కో వార్డు ఆఫీసర్ ను వార్డులో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. తాగు నీరు సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతివారం వార్డు ఆఫీసర్లు, కౌన్సిలర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డ్రైన్ లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వీడాలని, దోమల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఆత్మకూరులో ఇప్పటికే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని పూర్తి అయితే మరో 152 ఇళ్లు మంజూరు చేస్తానని తెలియజేశారు.అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. అధికారులకు తమ పనిమీద పట్టు లేకుంటే మాత్రం చర్యలు తప్పవని అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శశిధర్, కొత్తగా ఎంపికైన మున్సిపల్ కౌన్సిలర్లు, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వితంతువులు ఒంటరి మహిళల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం


హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర ): గత పార్లమెంట్ సమావేశాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ప్రవేశపెట్టిన అనాథ వితంతువులు, ఒంటరి మహిళల (రక్షణ, పునరావాసం, సంక్షేమం) బిల్లు 2025" కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఈ బిల్లు అంశంపై భారత రాష్ట్రపతి పూర్తి సమాచారం పొందిన అనంతరం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 117(3) ప్రకారం లోక్‌సభలో ఈ బిల్లును పరిశీలించేందుకు సిఫార్సు చేసినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి లోక్‌సభ ప్రధాన కార్యదర్శికి పంపిన లేఖ



ద్వారా తెలియజేశారు.గతేడాది డిసెంబర్ 6న పార్లమెంట్‌లో మహిళల సంక్షేమం, గౌరవం, భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో రెండు ప్రైవేట్ మెంబర్స్ బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆ ఘనత సాధించిన తొలి మహిళా ఎంపీగా డా.కడియం కావ్య గుర్తింపు పొందారు. తాను ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడం పట్ల వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హర్షం వ్యక్తం చేస్తూ, అనాథ వితంతువులు, ఒంటరి మహిళల రక్షణ, పునరావాసం, సంక్షేమం కోసం ఈ బిల్లు కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు.

### జుక్కల్ అభివృద్ధి సంక్షేమ పథకాలపై కలెక్టర్ తో సమీక్షించిన ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(విజన్ ఆంధ్ర): జుక్కల్ నియోజకవర్గం నకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పై జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావ్ గురువారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి అభివృద్ధి పనుల



పై చర్చించారు. వైద్యం,గృహనిర్మాణం, సాగునీరు, అటవీ , పర్యాటక శాఖలకు సంబంధించిన పనుల పురోగతి పై చర్చించి ప్రజలకు మెరుగైన సేవలు అందించి జుక్కల్ నియోజకవర్గం ను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# మావోయిస్టులు తుపాకిలు వీడి ప్రజాసమస్యల పై పోరాటం చేయాలి

**తుపాకీ పోరాటం ఒక్కటే పరిష్కారం కాదు**
**మాజీ మావోయిస్టులను ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం**
**అలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి**



కరీంనగర్;-26 (విజన్ ఆంధ్ర): మావోయిస్టులు తుపాకిలు వదిలి జనజీవవన ప్రవంతిలో కలిసి ప్రజా సమస్యల పై ఉద్యమాలు చేయాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి స్పష్టం చేశారు. అడవి సంబంధను పెత్తందార్లకు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులను అణిచివేస్తున్నారని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి తెలిపారు. గురువారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోజిరెడ్డి మాట్లాడుతూ తుపాకీ పోరాటం ఒక్కటే పరిష్కారం కాదని స్పష్టం చేశారు. మావోయిస్టులు అడవుల్లోఉండి ఎన్కౌంటర్లకు గురవుతూ కుటుంబాలను నాశనం చేసుకోవడం కంటే ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్ర బోస్ ఆశయాల మేరకు ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య మార్గంలో ఉద్యమించాలన్నారు. పోలీసులు రాజకీయ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని ఆయన కోరారు. అడవుల్లో ఉన్న నాయకులు బయటకు వచ్చి ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు ప్రజా సమస్యల కోసం పోరాడాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆహ్వానిస్తుందని పేర్కొన్నారు, ప్రజా ఉద్యమాలు చేసి ముందుకు రావాలి తుపాకుల తో ఏం లేదు ఎందుకంటే మనం గమనిస్తే ఎన్నో కుటుంబాల ప్రాణాలు పోయాలా అదే విధంగా ఎదురుగా ఉన్న పోలీసు కుటుంబాలకు ప్రాణాలు కూడా పోవడం జరుగుతుంది ఇద్దరూ ఒకరికొకరు చంపుకుని ప్రజలకు ఇబ్బంది అదే విధంగా మన కుటుంబాలు కూడా ఇబ్బంది కలిగించడం మంచిది కాదు అని అన్నారు. ఆయుధాలను వదిలేసి ఓటు అనే ఆయుధం తోటి ప్రజల ముందుకు రమ్మని చెప్పేసి కూడా కోరుకుంటున్నాం మేము ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన కోరుకుంటున్నాం అని అన్నారు. ఆరోజున సుభాష్ చంద్రబోస్ పార్టీ పెట్టక ముందు కూడా మన భారతదేశాన్ని ఆకిపై చేస్తున్న బ్రిటిష్ వారిని తరిమి కొట్టడం కోసం మీరు రక్తం ఇవ్వండి మేము సొంతంగానే తెచ్చి పెడతామని చెప్పేసి యువతని మేలుకొలిపి సైన్యాన్ని తయారుచేసి భారతదేశం నుండి బ్రిటిష్ వారిని భయపెట్టి పారదోలిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆయన ఆశయాల కోసం ఆ రోజున ఏ విధంగా అయితే చేశారో ఈరోజున మీరందరూ కూడా తుపాకులు పట్టకుండా ప్రజల్లోకి వచ్చి ప్రజలకు ప్రజలతో కలిసి ఉద్యమం చేసుకుంటూ ఇవాళ జరుగుతున్న అవినీతి కావచ్చు అదేవిధంగా యువత మొత్తం నష్టపోతున్న విధానం కావచ్చు వీటిని అన్నిటిపై చర్చలు చేపట్టి ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధం తోటి ప్రజల మెప్పు పొందాల అని అన్నారు. మాజీ మావోయిస్టలను మా పార్టీ ఆహ్వానిస్తుంది అని అన్నారు. ఆయుధాలను వదలండి ఓటు అనే ఆయుధం తోటి ప్రజలను మేలుకొల పండి అదేవిధంగా ఇవాళ యువత ఎన్నో చెడు మార్గాల్లో పోయే పరిస్థితిలో ఉంది మీరు ఎక్కడైతే అడవులలో ఉన్నారో అక్కడ డెవలప్మెంట్ అనేది కరువైపోయి చదువు అనేది లేకుండా ప్రజాజీవనం కూడా పంపించబడిన పరిచయం మీరందరూ కూడా గమనించారు ఎన్నో చెడు మార్గాల్లో పోయే పరిస్థితిలో ఉంది మీరు ఎక్కడైతే అడవులలో ఉన్నారో అక్కడ డెవలప్మెంట్ అనేది లేదు అని అన్నారు. చదువు అనేది లేకుండా ప్రజాజీవనం కూడా పంపించబడిన పరిచయం మీరందరూ కూడా గమనించారు అదే పాలనలో అదే అటమిక పాలనలే బతుకుతున్న పరిస్థితుల్లో మనం గమనించిన ఇవాళ ఎన్ని పోవాలి అంటే డెవలప్మెంట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలను ఆ డెవలప్మెంట్ కోసం ఆ ప్రజలలో ఎడ్యుకేషన్ కోసం ప్రజలు తప్పు దోవలు బట్టి ఈ గంజాయికి డ్రగ్స్ కి అదేవిధంగా మధ్యానికి బానిసలై బతుకుతున్న పరిస్థితులు ఉన్నాయి అని అన్నారు. పోలీస్ ట్రాన్స్ఫర్ కావాలి అంటే ఎమ్మెల్యే లెటర్ కావాలి ఎందుకు ఆ దుస్థితి వచ్చింది మన తెలంగాణ వచ్చిన తర్వాత దాదాపు 12 సంవత్సరాల నుంచి గమనించినప్పుడు ఏ పోలీస్ ఆఫీసర్ కూడా పని చేయలేని పరిస్థితి ఎమ్మెల్యే వస్తే వారికి సెక్యూరిటీ ఇచ్చే పరిస్థితి పోలీసులు కూడా మేలుకోవాల్సిన అవసరం ఉన్నది ఏదైతే పనులు కడుతున్నారో వాటి ద్వారా మీకు ఉద్యోగ శాలరీస్ అవుతున్నాయి మీ కుటుంబానికి ఎల్ల రాజకీయ నాయకులు కూడా ప్రజల కోసం పనిచేయమని చెప్పేసి కూడా ఈ సందర్భంగా కోరుకుంటూ ముఖ్యంగా ప్రజలలో గ్రామం కూడా కోరుకుంటూ ఎన్కౌంట్లో తోటి ప్రాణాలు తీసుకోవడం కరెక్ట్ కాదు అని అన్నారు. ఈ ప్రెస్ మీట్లో ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, ఏ ఐ ఎఫ్ బి నాయకులు విజయ్ కుమార్, సత్య రావు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### మాలమహానాడు డిమాండ్



ఖమ్మం,అర్బన్ ఫిబ్రవరి 26: ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూదాన్ బోర్డు భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న అర్హులైన పేదలను గుర్తించి వారికి ప్రత్యంన్యాయంగా ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా మాల మహానాడు నాయకులు ముడుసు జాకబ్ ప్రతాప్, కొర్లపాటి చిరంజీవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్ లోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ముడుసు జాకబ్ ప్రతాప్, కొర్లపాటి చిరంజీవి సందర్శించారు అర్హులైన పేదలందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడం అభినందనీయమని త్వరగా పేదలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు పేదలను మోసగించి వారి దగ్గర డబ్బులు తీసుకున్న దళారులపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు డబ్బులు ఇప్పించేందుకు పోలీసు శాఖ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు బాధితులు పోలీసు వారిని ఆశ్రయించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మాల మహానాడు తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉల్లోజి రమేష్, కరాటే వేణు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ సన్మానించిన బిసి సంఘాల నాయకులు

**ఇటీవలే మున్సిపల్ చైర్మన్ గా నియమితులైన బుర్ర కొమురయ్య గౌడ్ ని కలిసిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ.**



భూపాలపల్లి జిల్లా 26 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో జరిగిన ఎన్నికల్లో భాగంగా 2 వార్డు నుండి ఎన్నికై మున్సిపల్ చైర్మన్ గా నియమితులైన బుర్ర కొమురయ్య గౌడ్ ని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు భీమనాథుని సత్యనారాయణ ఖ్యాతరాజ్ సతీష్ కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా భీమనాథుని సత్యనారాయణ మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న 30 వార్డుల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం రానున్న వేసవికాలం దృష్ట్యా మంచినీటి సరఫరా మరియు పట్టణంలోని కోతుల కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించే విధంగా ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ఆదర్శ భూపాలపల్లి మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కొమురయ్య చొరవ తీసుకోవాలని కోరారు .30 వార్డుల్లో పర్యటించి వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను తెలుసుకొని పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తారని ఆశాభాగం వ్యక్తం చేశారు

## బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### విద్యార్థులు కలిసి భోజనం చేసిన కలెక్టర్

### బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలి కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి జిల్లా 26 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వంట సిబ్బంది పరిశుభ్రతను పాటించడంతో పాటు, ఆహార పదార్థాలు తాజావిగా ఉండేలా చూడాలని, గడువు ముగిసిన పదార్థాలను వినియోగించొద్దని ఆదేశించారు. భోజనం బావుంది ప్రతి రోజు ఇలానే చేయాలని వంట సిబ్బందిని అభినందించారు. పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తరచుగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సమతుల ఆహారం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని, విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరమైన చర్యలపై దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, ప్రహరీ గోడ పైభాగంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ దయానంద్ బదిలీ బాధాకరం

### ఎస్ ఐ బాదావత్ రవి

### బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ దయానంద్ కి సన్మానం



జూలూరుపాడు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు పరిసర ప్రాంతాల ప్రజలు కు గత కొన్ని సంవత్సరాలుగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో తత్సంబంధాలు కలిగి మంచి పేరు ఉన్న వ్యక్తిగా మన్ననలు పొందిన హెడ్ కానిస్టేబుల్ దయానంద్ బదిలీపై తన స్వగ్రామం ఖమ్మం వెళుతున్న సందర్భంగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఎస్సై బాధావత్ రవి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై బాదావత్ రవి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా దయానంద జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు జూలూరుపాడు మండల ప్రజలకు చేసిన సేవలను ఎంతో అభినందనీయం గా పేర్కొన్నారు. తన మిత్రులతో ఉన్న బంధాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాదావత్ రవి స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## నేడు డ్రైవర్‌లకు ఉచిత కంటి పరీక్షలు



ముధోల్ ,ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా ముధోల్ ముధోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు , హెవీ వెహికల్ డ్రైవర్ ల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ ఒక్క ప్రకటనలో తెలి పారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ముఖ్య ఆధితిగా హాజరుకానున్నట్లు చెప్పారు. డ్రైవర్ లకు కంటి పరీక్షలతో పాటు, కంటి అద్దాలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు . ఈ అవకాశాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): జిల్లాలో జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. హొగురువారం జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులకు పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని, పరీక్ష కేంద్రాలలో క్రమశిక్షణ, సమయపాలన, గోపిక తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు కేటాయించిన ప్రకారంగా ప్రశ్నాపత్రాలు వెళ్లేలా అధికారులు పర్యవేక్షించాలని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని, అభ్యర్థులను లోనికి అనుమతించే సమయంలో పకడ్బందీగా తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, పరీక్ష కేంద్రాల నిర్వహణ, హాజరు పర్యవేక్షణ, నివేదికల పంపిణీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పరీక్షల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని, పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల సహాయ కమిషనర్ జనార్ధన్, సహాయ సంచాలకులు సచ్చిదానంద చారి, ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, ప్రణాళిక సమన్వయకర్త లతీఫ్, జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, మండల విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రౌండ్ వద్ద చెత్త తొలగింపు 2 & 16 వార్డుల కౌన్సిలర్ల సంయుక్త చర్య



బెల్లంపల్లి, ఫిబ్రవరి 26 (విజన్ఆంధ్ర ): బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డు మరియు 16వ వార్డు నూతన కౌన్సిలర్లు ప్రజా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సంయుక్తంగా చెత్త తొలగింపు కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని గ్రౌండ్ దగ్గర చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్తను ఈరోజు శుభ్రపరిచే పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ నిచ్చాకోలా వంశీకృష్ణ . 16వ వార్డు కౌన్సిలర్ మత్తమారి రాయమల్లు స్వయంగా పాల్గొని పనులను పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. స్థానిక ప్రజలు కౌన్సిలర్ల తక్షణ స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రజలు కూడా సహకరించాలని కౌన్సిలర్లు సూచించారు.

## పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలి



ముధోల్ 26ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): పదో తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని మండల విద్యాధికారి గోపీడి రమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎడ్ బిడ్, జెడ్పి హెచ్ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి, గీత మోటివేషన్ స్పీకర్ లుగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు భయం లేకుండా రాయాలన్నారు. తక్కువ సమయంలో సబ్జెక్టుల వారీగా చదివే విధానాన్ని తెలియజేశారు. పరీక్షలు సమీపిస్తుండడంతో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలను రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో రభింద్ర పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్, ఉపాధ్యాయులు, రబీంద్ర పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరం




కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైవ్" సురక్షిత రహదారి ప్రయాణం కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని డ్రైవర్లందరికీ భారీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం జమ్మికుంటలోని వినాయక ఫంక్షన్ హాల్లో ఈ శిబిరం నిర్వహించబడింది. రహదారి భద్రతలో డ్రైవర్ల కంటి చూపు అత్యంత కీలకమైనదని, ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. డ్రైవర్లు తమ ఆరోగ్యంతో పాటు కంటి చూపును ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని, స్పష్టమైన చూపు లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టడమే ఈ శిబిరం ఉద్దేశమని పేర్కొన్నారు. జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల్లోని ఆటో, క్యాబ్, లారీ, బస్సు మరియు ఇతర వాహన డ్రైవర్లందరూ దాదాపు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లు అందించామని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి ,జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ , హుజురాబాద్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, వెంకట్ , లక్ష్మీనారాయణ, ఎస్సైలు శేఖర్ రెడ్డి , నాగరాజు , స్వాతి , సతీష్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి బదిలీ



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): గత రెండు సంవత్సరాలుగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్గా పనిచేస్తున్న దీపక్ తివారీ ను ప్రభుత్వం వికారాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీ చేశారు జిల్లాలో తన పదవీకాలంలో, పరిపాలనా వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషించారు మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండేవారు మరియు అనేక సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయనను వికారాబాద్ జిల్లా కలెక్టర్గా నియమించి బదిలీ చేశారు. ఈ సందర్భంగా, జిల్లా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఆయనను అభినందించారు. వికారాబాద్ జిల్లాలో కూడా ఆయన సమర్థవంతమైన పరిపాలనను అందించాలని పలు అన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లో అక్షర అభ్యాసం



భూపాలపల్లి జిల్లా 26 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని గ్రామంలో మొదటి రెండోవ అంగన్వాడీ కేంద్రంలో మొదటి అంగన్వాడీ కేంద్ర ఉపాధ్యాయురాలు జునోతుల నిరంజనమ్మ అధ్వర్యంలో దూలం వాణి రవి గౌడ్ దంపతుల పుత్రిక దూలం శ్రీహ కు మరియు ఓదేల రాజబాపు ఉష దంపతుల రెండవ పుత్రిక శ్రీఆన్సీ కీ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా చిన్న పిల్లలు ఉంటే వారిని అంగన్వాడి సెంటర్ కు పంపించాలని కోరారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



జన్నారం, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : ఇంటర్ పరీక్ష కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్ర య్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. జన్నారం మం డలకేంద్రంలోని కళాశాలలలో గురువారం రోజున ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సర పరీక్ష జరుగు తున్న సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్ర య్య, ఫ్లాయింగ్ స్క్వాడ్ శంకర్ లు పరీక్ష కేంద్రాల ను తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా పారదర్శకం గా జరుగుతున్నాయ లేదా అని పరిశీలించారు. ఎ లాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా ని ర్వహించాలని సూచించారు. అదేవిధంగా పరీక్షకు నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ప్రభు త్వ కళాశాల షిప్ సూపర్డెంట్ బాపురావు, డిపా ర్ట్మెంటల్ గట్టు వెంకటస్వామిలు తెలిపారు.

# టేకులబస్తిలో కాలువలు, బోరవెల్ సమస్యలు పరిష్కరించిన కౌన్సిలర్ చింతల వసంత



బెల్లంపల్లి, ఫిబ్రవరి 26 (విజన్ఆంధ్ర): బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డు టేకులబస్తి కౌన్సిలర్ చింతల వసంత ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందిస్తూ సేవలో ముందున్నారు. గురువారం ఉదయం టేకుల బస్తిలోని ప్రధాన కాలువలు చెత్తతో నిండిపోయి ఉండటాన్ని గమనించిన కౌన్సిలర్ వసంత మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. ఆమె ఆదేశాల మేరకు నాయకులు చింతల లోకేష్ మున్సిపల్ సిబ్బందితో కలిసి కాలువల శుభ్రత పనులను పర్యవేక్షిస్తూ శుభ్రం చేయించారు. కాలువలు శుభ్రం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా టేకులబస్తిలోని సులాబ్ కాంప్లెక్స్ వద్ద గల బోరవెల్ చెడిపోవడంతో నీటి సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని కౌన్సిలర్ వసంత మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, మున్సిపల్ సిబ్బందితో కలిసి బోరవెల్ మరమ్మతు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉం టానని కౌన్సిలర్ వసంత తెలిపారు. ప్రజాసేవలో భాగంగా తొలి రోజునే కాలువలు, బోరవెల్ సమస్యలు పరిష్కరించడం పట్ల స్థానికులు కౌన్సిలర్ చింతల వసంత, నాయకులు చింతల లోకేష్‌ను అభినందించారు.

# అభయ ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణానికి కౌన్సిలర్ విరాళం





బెల్లంపల్లి, ఫిబ్రవరి 26 (విజన్ఆంధ్ర): బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు అంబేద్కర్ నగర్‌లో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ ముందుకు వచ్చారు. గతంలోనే దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించిన వారు , స్వామివారికి ఇచ్చిన మాట ప్రకారం పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఈ సందర్భంగా గుడి విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలకు అయ్యే ఖర్చులను స్వయంగా భరిస్తానని ప్రకటించారు. అలాగే ధర్మకర్తగా బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ దంపతులు దేవాలయానికి రూ. 22,232 విరాళంగా అందజేశారు. అంతేకాకుండా తనకు వచ్చే కౌన్సిలర్ జీతాన్ని కూడా దేవాలయ అభివృద్ధికి శాశ్వత చందాగా అందజేస్తున్నట్లు తెలిపారు. గుడి అభివృద్ధికి కౌన్సిలర్ చేస్తున్న సేవలను బస్తీ ప్రజలు అభినందించారు. దేవాలయ పునర్నిర్మాణంతో వార్డు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కౌన్సిలర్ ఆకాంక్షించారు...

# మహబూబ్నగర్ కలెక్టర్ గా ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 విజన్ ఆంధ్ర

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్గా కుష్బూ గుప్త ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న విజయేంద్ర బోయికి రాష్ట్ర సంక్షేమ శాఖ కార్యదర్శిగా ప్రభుత్వం పదోన్నతి కలిపింది. జిల్లా కలెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఖుష్బూ గుప్తా విధులలో కొనసాగించనున్నారు.

# బెల్లంపల్లి పాలిటెక్నిక్‌కు ఇంజనీరింగ్ హోదా ఇవ్వాలి

## అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డిమాండ్




బెల్లంపల్లి, ఫిబ్రవరి 26 (విజన్ఆంధ్ర ): బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసి విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఎఐఎఫ్డిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన ఎఐఎఫ్డిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల పోరాటాల ఫలితంగా 1993లో బెల్లంపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపించబడిందన్నారు. సింగరేణి ప్రాంత అవసరాలకు అనుగుణంగా మైనింగ్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ వంటి కోర్సులు అందుబాటులో ఉండి ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా 2026 27 విద్యాసంవత్సరానికి రూ. 6 కోట్ల వ్యయంతో ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ కోర్సును అధునాతన ల్యాబ్ సౌకర్యాలతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇదొక మంచి పరిణామమని పేర్కొన్నారు. అయితే ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజలు, విద్యార్థులు కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. సమావేశంలో విద్యార్థులు, పాల్గొన్నారు.

# బెల్లంపల్లి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు



బెల్లంపల్లి, ఫిబ్రవరి 26 (విజన్ఆంధ్ర): బెల్లంపల్లి పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో గోదావరి త్రాగునీటి సరఫరా పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు బెల్లంపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ సూచనలతో పట్టణ నాయకులు గోదావరి పైప్‌లైన్ పనుల పురోగతిని సమీక్షించారు. మంచిర్యాల గోదావరి నీటిని బెల్లంపల్లి పట్టణానికి అందించే పైప్‌లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి గోదావరి త్రాగునీరు అందడం ద్వారా త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర)

ఆదిలాబాద్ జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రెవెన్యూ గార్డెన్ లో బాల్య వివాహ నిరోధక అధికారులకు నిర్వహించిన అభయ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ, మండల మరియు పట్టణ స్థాయిల్లో బాలల సంరక్షణ కమిటీలు ప్రతి నెలా విధిగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. సమావేశాల మినిట్స్ బుక్‌ను పక్కాగా నిర్వహించాలని, బాధ్యతల మార్పిడి సమయంలో ఈ రికార్డులను అప్పగించాలని స్పష్టం చేశారు. కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న 'హాట్ స్పాట్' ప్రాంతాలను గుర్తించి, అక్కడ వివాహాలు జరగడానికి గల మూల కారణాలను విశ్లేషించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కళా జాతరలు, రంగోలి పోటీలు, వ్యాస రచన పోటీలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. వివాహాలకు సహకరించే పురోహితులు, ఇమామ్‌లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, క్యాటరర్లు, శుభలేఖలు ముద్రించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాల గురించి సమాచారం ఇచ్చే వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. బాల్య వివాహ రహిత పంచాయతీలను ప్రకటించేందుకు 'బాల వివాహ ముక్త భారత్' పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని తెలిపారు.

ఉత్తమంగా పనిచేసే పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు జిల్లా యంత్రాంగం తరపున ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేస్తామని, బాల్య వివాహ రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన కోరారు. అనంతరం బాల్య వివాహాల నిషేధం పై సీఎంపిఓ లతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేసి, కార్యక్రమానికి సంబంధించిన సెల్ఫీ పాయింట్ వద్ద అధికారులతో కలిసి ఆయన ఫోటోలు దిగారు. ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి మిల్కా, డీసీపీఓ రాజేంద్ర ప్రసాద్, చైల్డ్ ప్రొటెక్షన్ కమిటి సభ్యులు సభ్యులు బాల్ చందర్, వెంకటస్వామి, సమీర్ ఖాన్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఐసిపిఎస్ , 1098, సఖి కేంద్రం, సూర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి బాల్యాన్ని కాపాడుకుందాం

**బాల్య వివాహాలను నిలుపుదల చేద్దాం"**
**బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన "అభయ" కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి, ప్రాజెక్టు సందర్శన అనంతరం, బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన "అభయ" కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. "చిన్నారి బాల్యాన్ని కాపాడుకుందాం బాల్య వివాహాలను నిలుపుదల చేద్దాం" అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా బాల్య వివాహ నిరోధక చట్టం 2006పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా చట్టానికి సంబంధించిన వివరాలు, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 112, 100) పొందుపరిచిన ప్రత్యేక పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేమ నరేందర్ రెడ్డి, పి. సుదర్శన్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావ్ రాథోడ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్క్, ఆర్డీఓ స్రవంతి, తహసిల్దార్లు శ్రీనివాస్, రాజేశ్వరి, నలందప్రియ తదితరులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందం కవాతు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 26: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గురువారం రోజున రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్,ట్రేనింగ్ ఐఏఎస్ అధికారిని ఆయేషా ఫాతిమా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలు రక్షించడానికి నేరాలు జరగకుండా చూడడానికి,ప్రజల ప్రాణాలు రక్షించడానికి, ముందస్తు చర్యలు ఎక్కడ గొడవలు జరుగకుండా నివారించడానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందం సహకారం అందిస్తుందని తెలిపారు. ఎక్కడ అనుమానస్పద వ్యక్తులు కనబడిన ఆసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండర్ సరస్వతి హుస్నాబాద్ ఏసిపి సదానందం సీఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యాన్ని, దిగుబడులను కాపాడుకోవాలి

## -అక్రమ పత్తి విత్తనాలను వాడవద్దని రైతులకు పరిశ్రమ నిపుణుల విజ్ఞప్తి




హైదరాబాద్, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : అన్ రెగ్యులేటెడ్ ఛానెల్‌ల ద్వారా విక్రయిస్తున్న అక్రమ హెర్బిసైడ్ టాలరెంట్ బీటీ(హెచ్.టీ.బీ.టీ) పత్తి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ నిపుణులు, విత్తన పరిశ్రమ ప్రతినిధులు పత్తి రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా రాశి సీడ్స్ ఛైర్మన్ డాక్టర్ ఎం.రామసామి మాట్లాడుతూ అనధికారిక ఈ విత్తనాలకు మొలకలు వస్తాయనే హామీ, శాస్త్రీయ ధృవీకరణ ఉండదని అన్నారు. దీనివల్ల తరచు సాగుదారులు అస్థిరమైన పంట దిగుబడిని, ఊహించని ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు మాట్లాడుతూ కేవలం కలుపు మందులపైనే ఆధార పడకుండా, సమగ్ర కలుపు యాజమాన్యాన్ని(ఇంటిగ్రేటెడ్ వీడ్ మానేజ్మెంట్) పాటించడం వల్ల స్థిరమైన దిగుబడులు రావడమే కాకుండా, కాలక్రమేణా నేల ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని పేర్కొన్నారు. అక్రమ హెచ్.టీ.బీ.టీ పత్తి విత్తనాలు వేగంగా విస్తరిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అదుపులేని ఈ సీడ్స్ విస్తరణ వల్ల దిగుబడులు తగ్గి, పీచు నాణ్యత దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. తెలియని వ్యక్తుల నుండి కాకుండా, కేవలం రిజిస్టర్డ్, లైసెన్స్ పొందిన డీలర్ల వద్దే విత్తనాలను కొనుగోలు చేయాలని కోరారు.

# ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్

## ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, ఫిబ్రవరి -26 ( విజన్ ఆంధ్ర) ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు ఫిబ్రవరి 27న (శుక్రవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని నేలకొండపల్లిలోని మధుకాన్ షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించబడతాయని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బోరు పాయింట్ ప్రారంభించిన వసంత రవికుమార్



ములుగు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గురువారం మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డ్ కౌన్సిలర్ యాసం వసంత రవి ఆధ్వర్యంలో సఫాయి కాలనీ లో నూతనంగా బొర్ పాయింట్ వేయుటకు కృషి చేశారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి విచ్చేసి కొబ్బరికాయ కొట్టి బొర్ పాయింట్ ను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ములుగు మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు మీర్జా రియాజ్, మైనార్టీ సెల్ ములుగు మండలఅధ్యక్షుడు షకీల్,హాజీ పాషా,కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ తల్లికి బోనాలు



జన్నారం, ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) : వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. జన్నారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ సమీపంలోని గుట్టపైన వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శ్రీ మైసమ్మ తల్లి దేవాలయా న్ని నూతనంగా నిర్మించి రెండు రోజుల నుండి ప్ర త్యేక పూజలు అభిషేకాలు అర్చనలు చేశారు. గు రువారంరోజున మహిళలందరూ ఇంటికొక బోనా నంతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమాలలో మండలకేంద్రం లోని వడ్డెర కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగి జీవితంలో బదలీలు తప్పని సరి : మనుచౌదరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్



మల్కాజిగిరి, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర): ప్రతి ఉద్యోగి జీవితంలో బదలీలు తప్పని సరి అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ హరిప్రియ పదోన్నతిపై, అదనపు కలెక్టర్ గా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. కాగా,కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ చేతులు మీదుగా డిఆర్ఓకు శాలువా, పూల మొక్కతో సన్మానం జరిగింది. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యోగులు ఎక్కడ పని చేసినా ప్రభుత్వం, ప్రజలకుమధ్య వారధిగా ఓ బాధ్యతగా పని చేయాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తేనే వారి ఆదరణ తప్పకుండా లభిస్తుందని ఆ దిశగా ప్రతి ఉద్యోగి పని చేయాలని సూచించారు.

# ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## 27న గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ముందుండటమే కాక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని పేరుగాంచిన అధికారి రిజ్వాన్ బాషా షేక్. జనగామ జిల్లా కలెక్టర్ గా రిజ్వాన్ బాషా షేక్ రెండేళ్లు పూర్తి చేసుకుని జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈనెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్ తన విధి నిర్వహణలో అంకితభావం కలిగిన అధికారిగా పేరుగాంచారు. అక్షరాస్యతలో జోగులాంబ గద్వాల జిల్లా వెనకబడి ఉండడంతో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కలెక్టర్ ఈ ప్రాంతంలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించడమే కాక అన్ని రంగాల్లో గద్వాల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారనడంలో అతిశయోక్తి లేదు. జనగామ జిల్లా కలెక్టర్ గా సంక్షేమ పథకాల అమలులో చేసిన విశేష సేవలు, అందుకున్న పురస్కారాలు ఆయన ప్రతిభకు తార్కాణాలుగా చెప్పవచ్చు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ జిల్లాలో సాధించిన ప్రగతి, అందుకున్న పురస్కారాలు ఆయన నిబద్ధతకు కొలమానాలుగా చెప్పవచ్చు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ జిల్లాలో మన జిల్లా – మన నీరు అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి విజయవంతమయ్యారు. ఈ క్రమంలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2025, నవంబర్ 18న ఢిల్లీలో జరిగిన 6వ జాతీయ జల అవార్డుల కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ. ఆర్. పాటిల్ చేతుల మీదుగా జల్ సంచాయ్ – జన్ భాగీధారీ 1.0



అవార్డు, అలాగే జల్ ప్రహరీ సమ్మాన్ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని సైతం అందుకున్నారు. అలాగే జనగామ జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అమలులో ప్రతిభ చూపినందుకు గాను 2025, అక్టోబర్ 9న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అందుకున్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు, ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి, సిబ్బందికి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఎన్నికల నిర్వహణను అధికారులు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించినందుకు గాను 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని 2026, జనవరి 25న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా పురస్కారాన్ని కూడా కలెక్టర్ పొందడం జరిగింది. దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో నిర్వహించిన ఎన్ఏఎస్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) – 2024 సర్వేలో జనగామ జిల్లా విద్యార్థులు తృతీయ తరగతిలో 16వ స్థానం, ఆరవ తరగతిలో 35వ స్థానం, 9వ తరగతిలో 33వ స్థానం సాధించి, రెండు తెలుగు రాష్ట్రాల్లో కేవలం జనగామ జిల్లా విశిష్ట స్థానం సాధించడంలో విశేష కృషి చేసినందున 2025, సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను జనగామ జిల్లాలోని నిరుపేదలకు అందించేందుకు తరచు ఆయా ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటనలు చేసేవారు, వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించేవారు. జనగాం జిల్లాను రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ముందంజలో నిలబడేలా చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై రావడం గర్వకారణంగా భావించవచ్చు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంకు గట్టు మండలం ఎంపిక కావడంతో నిర్దేశించిన అంశాల్లో 100% లక్ష్యాలను సాధించేందుకు కొత్త కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెడతారని చెప్పవచ్చు. అలాగే జిల్లాను అన్ని రంగాల్లో ముందుండేలా ఇక్కడి ప్రజాప్రతినిధులను, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పారదర్శకమైన పాలనతో గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి, జిల్లాలోని భీంపూర్, బోరజ్ మండలాల పరిధిలో గల హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకా–కోరాట బ్యారేజ్ ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం హట్టిఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చనాకా–కోరాట బ్యారేజ్ ద్వారా చేకూరే సాగునీటి ప్రయోజనాలపై ఇంజనీరింగ్ అధికారులతో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర వివరాలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మంత్రికి వివరించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పి. సుదర్శన్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎస్పీ అఖిల్ అఖిల్మ మహాజన్, అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషరావ్ రాథోడ్, ఆర్డీఓ స్రవంతి, తహసిల్దార్లు శ్రీనివాస్, రాజేశ్వరి, నలందప్రియ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావులి గురువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి, జిల్లాలోని భీంపూర్, బోరజ్ మండలాల పరిధిలో గల హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకా–కోరాట బ్యారేజ్ ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం హట్టిఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చనాకా–కోరాట బ్యారేజ్ ద్వారా చేకూరే సాగునీటి ప్రయోజనాలపై ఇంజనీరింగ్ అధికారులతో సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర వివరాలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మంత్రికి వివరించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పి. సుదర్శన్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎస్పీ అఖిల్ అఖిల్మ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషరావ్ రాథోడ్, ఆర్డీఓ స్రవంతి, తహసిల్దార్లు శ్రీనివాస్, రాజేశ్వరి, నలందప్రియ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణావకాశం.**
**2000 పైగా ఉద్యోగ అవకాశాలు.**
**50 కి పైగా పాల్గొననున్న కంపెనీలు.**
**13 వేల నుండి 40 వేల వరకు వేతనం అవకాశం.**
**హైదరాబాద్,ఆదిలాబాద్, నిర్మల్, ఆర్మూర్, మంచిర్యాల్, నిజామాబాద్, మహారాష్ట్ర, మరియు పలు జిల్లాలలో ఉద్యోగ అవకాశాలు.**
**మార్చి 10 ఆదిలాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్ లో మెగా జాబ్ మేళా ఏర్పాటు.**
**పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర) : ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు మరియు ముఖ్యంగా ఆదివాసి యువతి యువకులకు అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మార్చి 10 వ తారీఖున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలను పొందవలసిందిగా సూచించారు. ఈ జాబ్ మేళా నందు 50 కి పైగా కంపెనీల ద్వారా రెండు వేలకు పైగా ఉద్యోగాలను కల్పించనున్నట్లు తెలిపారు. వారి వారి చదువులను బట్టి, ఉద్యోగాన్ని బట్టి, స్థాయిని బట్టి, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా జీతభత్యాలు 13 వేల నుండి 40,000 వరకు ఉండనున్నట్లు తెలిపారు. గురువారం జిల్లా కు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు ముఖ్యమంత్రి సలహాదారులు వేమ్ నరేందర్ రెడ్డి మరియు సుదర్శన్ రెడ్డిలు, ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్,



ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మరియు పుర ప్రముఖులు కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు వచ్చిన ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగాన్ని సాధించాలని తెలిపారు. ఈ ఉద్యోగాలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు హైదరాబాద్, నిర్మల్, ఆర్మూర్, మంచిర్యాల్, ఉట్నూర్, నిజామాబాద్, మహారాష్ట్రలతో పాటు పలు జిల్లాలలో ఈ ఉద్యోగాలు చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. పోస్టర్లో ఇచ్చినటువంటి క్యూఆర్ కోడ్ ఆధారంగా నిరుద్యోగులు తమ వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వ్యక్తిగత వివరాలు వారి పేరు, మొబైల్ నెంబర్, ఇమెయిల్ అడ్రస్, ఎక్స్పీరియన్స్, టెక్నికల్ స్కిల్స్, డ్రైవింగ్ స్కిల్స్ తదితర వివరాలను పొందుపరచవలసి ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు తమ స్థాయిలకు తగ్గట్టు ఉద్యోగాలను ఎంచుకోవచ్చు అని సూచించారు. ఈ ఉద్యోగ అవకాశాలు ప్రతి ఒక్కరికి ఉన్నందున నిరుద్యోగులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. https://docs.google.com/forms/d/e/1FAIpQLScKBZmAtLw0DZ5XFAFa3dw6mH7Cvf1ytY1ZSzgBvWmNiqKg/viewform తెలియజేసిన లింకును ఉపయోగించి అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సిఐలు ప్రేమ్ కుమార్, జి శ్రావణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలి

### : జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి




ములుగు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గురువారం: కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి ఎదుగుదలకు గాను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించారు. నూతనంగా ఏర్పడే మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను అందించడానికి వారికి నూతన ఖాతాలను తెరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 60 సంవత్సరాలు నిండిన మహిళ వయోవృద్ధులతో ఏర్పాటు చేస్తున్న సంఘాలకు నూతన ఖాతాలు అందించడం వారికి అనుగుణంగా రుణ సహాయాలు అందించడానికి బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వ పథకాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నియమ నిబంధనల ప్రకారం రుణాలు అందించే విధంగా చూడాలని పేర్కొన్నారు.

## పసికందును కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి -బీసీ కులాల నాయకులు డిమాండ్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్బంగా ఓ పసికందును కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని బీసీ కులాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి మల్కాజిగిరికి చెందిన బీసీ కులాల కులాల నాయ కులు బత్తిని నరసింహగౌడ్, కాసర్ల నాగరాజు, ఆధ్వర్యం లో అనుటెక్స్ చౌరస్తా నుండి మల్కాజ్గిరి చౌరస్తా వరకు ఆ సంఘం నాయకులు కొవ్వొ త్తులతో నిరసన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా బత్తిని నరసింహగౌడ్, కాసర్ల నాగరాజు, మాట్లాడుతూ.. రజక కుటుంబం సంబంధిం చిన మహిళలని కూడా చూడకుండా, వారి మీద రెడ్డి కులానికి చెందిన వారు దాడి చేసి,దేవాలయ ప్రవేశానికి అడ్డుకోవడం సిగ్గుచేట న్నారు. దీనిని అడ్డుకున్న యువకుడిని సైతం మూడు గంటల పాటు నిర్బంధించి చిత్ర హింసకు గురి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన దాడిలో రెండు నెలల పసి పాపను కాలుతో తన్ని చంపేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో దారుణమై నటు వంటి ఈ ఘటన జరిగితే పోలీసులు, పెత్తందారులకు కొమ్ము కాస్తున్నారని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించక పోవడం, జిల్లా డి.ఎస్.పి, ఎస్పీ గాని, కలెక్టర్లు గాని స్పందించక పోవడం అగ్రకుల ఆధిపత్యానికి నిదర్శనమ న్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి




దుండగులకు కఠిన శిక్షలు వేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, బాధ్యత రాయుతంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఎస్సీ కులాల నాయకులు కరుణం గోపి, టి.ఎన్ కృష్ణ గౌడ్, జీనుకుంట్ల రమేష్ గౌడ్, జీడి బాలచందర్, జీడి నవీన్ గౌడ్ పి.రామకృష్ణ, బక్క నాగ రాజు, నర్సింగరావు, కె. సంపత్, గౌతంరాజు, పి. సత్యనారాయణ, ఎం.శ్రీని వాస్, నరహరి గౌడ్, వీర స్వామి,డి.రాజు,శ్రీనివాస్, దర్శనం తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు,సీట్లే ముఖ్యం కాదు

**ప్రజా సమస్యల పై నిరంతర పోరాటాలే మా లక్ష్యం**
**మతోన్మాదాన్ని ఎదిరిస్తాం, బిజెపిని నిలువరిస్తాం**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

కరీంనగర్ ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర): ప్రస్తుత ఎన్నికల్లో డబ్బు,మద్యం, ఏరులై పారుతుందని, కార్పొరేట్ శక్తులు వ్యాపారులు ఎన్నికల్లో పాల్గొని ధన ప్రభావాన్ని చూపెడుతూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రైతు వ్యతిరేక చట్టాలు చేసిందని, జై కిసాన్ అంటూనే 1200 మంది రైతులను నిర్దాక్షిణ్యంగా చంపారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా లేబర్ కోడులను మార్చి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని, వామపక్షాలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రామ్ జీ పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీడియం చేస్తున్నారని అన్నారు. అర్బన్ నక్సలైట్లను, మావోయిస్టులను చంపుతామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు గుండాయిజం చేస్తున్నారని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే శిక్షించడానికి కోర్టులు ఉన్నాయని అలాకాకుండా అర్బన్ నక్సలైట్లను చంపేస్తామని అనడానికి అతను ఎవరని ప్రశ్నించారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులు రాజకీయ పార్టీ పెడితే స్వాగతిస్తామని, ఆ రాజకీయ పార్టీ వర్గ దోపిడీకి అసమానతలకు, వ్యతిరేకంగా కార్మికులు కష్టజీవులు ప్రజల పక్షాన పోరాడితే కలిసి పని చేయడానికి అభ్యంతరం లేదని అన్నారు. రాష్ట్రంలో నగర్ కర్నూల్ జిల్లాలో కుల రక్కసి కోరల్లో పసిపాప బలైందని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బాధ్యులను కఠినంగా శిక్షించి ,బాధితులకు సరైన న్యాయం చేయాలని, రాష్ట్రంలో కుల దురంకార హత్యలు అరికట్టాలని అన్నారు. సిపిఎం జిల్లా




కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ బిజెపికి మేయర్ పదవి ఇస్తే డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకోవడం చూస్తుంటే గత తొమ్మిది సంవత్సరాలుగా కరీంనగర్ ఎంపీగా ఉండి డంపింగ్ యార్డ్ ను ఎందుకు తరలించలేదని ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసం కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయపదం గడుపుకుంటున్నారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, ఎస్ రమ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, గుడి కందుల సత్యం, జి.బీమా సాహెబ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 4వ - పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మల్కాజిగిరి పోలీసుల ఉత్తమ ప్రదర్శన

**-81 పతకాలతో (23-గోల్డ్, 35-రజితం, 23-కాంస్యం) సత్తా చాటిన క్రీడాకారులు**
**- ఓవర్ ఆల్ మెడల్స్ విన్నర్ గా 2వ ప్లేస్ లో మల్కాజిగిరి కమిషనరేట్**
**- క్రీడాకారులను అభినందించిన మల్కాజిగిరి సీపీ అవినాష్ మహంతి ఐపిఎస్**

మల్కాజిగిరి, ఫిబ్రవరి 26, (విజన్ ఆంధ్ర): గత వారం రోజులుగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో మల్కాజిగిరి కమిషనరేట్ నుండి క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. 81 పతకాలతో (23-గోల్డ్, 35-రజితం, 23-కాంస్యం) పతకాలు సాధించి క్రీడాకారులు తమ సత్తా చాటారు. ఓవర్ ఆల్ మెడల్స్ విన్నర్ గా 2వ ప్లేస్ లో మల్కాజిగిరి కమిషనరేట్ ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు గురువారం సిపి అవినాష్ చేతులు మీదుగా విజేతలకు పతకాలు ప్రధానం చేసి వారిని అభినందించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఆటలలో గెలుపు,ఓటములు



సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# చేతిలో కోతి బొమ్మతో శ్రీవిష్ణు.. 'విష్ణు విన్యాసం'



టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్, సహజ నటనతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు మరోసారి నవ్వుల పండుగ పంచడానికి సిద్ధమయ్యారు. ఆయన హీరోగానటించిన తాజా చిత్రం 'విష్ణు విన్యాసం'. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కిన ఈసినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా నిర్వహించినప్రీ-రిలీజ్ ఈవెం ట్‌లో శ్రీవిష్ణుతనదైన శైలిలో చేసినసందడి అందరిదృష్టిని ఆకర్షించింది. గ్రహస్థితి బాగోలేదట.. అందుకే కోతిని తెచ్చుకున్నానన్న శ్రీవిష్ణు!: ఈవెంట్‌కు శ్రీవిష్ణు చేతిలో ఓ కోతి బొమ్మను పట్టుకుని రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్టేజ్‌పై కూడా ఆ బొమ్మను వెంట ఉంచుకోవడంతో, దీని వెనుక ఉన్న కథేంటని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. దీనిపై శ్రీవిష్ణు స్పందిస్తూ సరదా వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు నా గ్రహస్థితి బాగోలేదని ఓ జ్యోతిష్యుడు చెప్పారు. అందుకే ఓ కోతి పిల్ల పక్కన ఉంటే అంతా మంచి జరుగుతుందని సలహా ఇచ్చారు. అయితే నిజమైన కోతిని తెచ్చుకుంటే కరుస్తుందేమోనన్న భయంతో ఈ బొమ్మను తీసుకొచ్చాను అంటూ నవ్వులు పూయిం చారు. తన సినిమాలో కూడా జాతకాలను, గ్రహాలను బలంగా నమ్మే వ్యక్తి పాత్రలో నటిస్తున్నానని ఆయన చెప్పడంతో, ఇది సినిమా ప్రమోషన్‌లో భాగమని అందరికీ అర్థమైంది. ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా శ్రీవిష్ణు మాట్లాడుతూ... 'విష్ణు విన్యాసం' ఒక హిలేరియస్ జాయ్‌రైడ్ అని అభివర్ణించారు. నిర్మాత సుమంత్ నాయుడు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందన్నారు. దర్శకుడు యదునాథ్ మారుతీ రావు చాలా కూల్‌గా సినిమాను అద్భుతంగా తీశారని ప్రశంసించారు. హీరోయిన్ నయన్ సారికకు ఈ చిత్రంతో మంచి పేరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా ఫస్టాఫ్ యువతకు, సెకండాఫ్ కుటుంబ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని, థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రతి ఒక్కరూ పూర్తి సంతృప్తితో వెళతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు నిర్మించిన ఈ చిత్రానికి రధన్ సంగీతం అందించగా, సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. మొత్తం మీద సినిమా విడుదలకు ముందే ఈ కోతి బొమ్మ విన్యాసంతో శ్రీవిష్ణు మంచి బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారు.




# ఒక్కటైన విజయ్-రష్మిక..

## రాజస్థాన్‌లో అంగ రంగ వైభవంగా వివాహం!




టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఎట్టకేలకు వివాహబంధంతో ఒక్కటయ్యినట్లు తెలుస్తుంది. గత కొంతకాలంగా వీరిద్దరి రిలేషన్‌షిప్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, నేడు ఉదయం 10.10 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా రష్మిక మెడలో విజయ్ మూడుముళ్లు వేశారని సమాచారం (ఫైల్ ఫొటో ఏఐ). ఈ వివాహ వేడుక రెండు భిన్న సంస్కృతుల కలయికగా అత్యంత వైభవంగా జరుగుతోంది. ఉదయం విజయ్ కుటుంబ సంప్రదాయం ప్రకారం హిందూ పద్ధతిలో పెళ్లి వేడుక పూర్తికాగా, సాయంత్రం 4:30 గంటలకు రష్మిక కుటుంబ ఆచారాల ప్రకారం మరోసారి వివాహం జరగనుంది. ఈ వేడుక కోసం ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు ఇప్పటికే ఉదయ్‌పూర్ చేరుకున్నారు. పెళ్లికి ముందు జరిగిన సంబరాల్లో భాగంగా ఈ జంట 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ సందడి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బుధవారం జరిగిన హల్దీ వేడుకలకు సంబంధించిన ఫోటోలను కూడా ఈ జంట ఇన్‌స్టా వేదికగా పంచుకోవడంతో అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. తమ అభిమాన నటులు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టడంతో నెటిజన్లు 'విరోష్' జంటకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఉదయ్‌పూర్‌లో సన్నిహితుల మధ్య జరిగిన ఈ వివాహం అనంతరం, మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో సినీ ప్రముఖులు, రాజకీయ నేతల కోసం భారీ వెడ్డింగ్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేయనున్నారు.

# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..



పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు. ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.

# 'రై రై రారా' లోడింగ్.. రామ్ చరణ్ 'పెద్ది' నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రానికి సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటికే విడుదలైన మొదటి సాంగ్ 'చికిరి చికిరి' చార్ట్‌బస్టర్‌గా నిలవగా, ఇప్పుడు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ 'రై రై రారా' విడుదలకు ముహూర్తం ఖరారైంది.

మార్చి 2న ఈ మాస్ సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. సుమారు 1000 మంది డ్యాన్సర్లతో అత్యంత భారీ స్థాయిలో చిత్రీకరించిన ఈ ఇంట్రడక్షన్ సాంగ్‌లో "నీ అయ్య వడ్డీ× నీ బిడ్డ కడితే× నువ్వేమి పొడిచావనే!! అంటూ సాగే పవర్‌ఫుల్ లిరిక్స్ రామ్ చరణ్ క్యారెక్టర్‌లోని ఊర మాస్ స్వభావాన్ని ఎలివేట్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# పర్సనల్ లైఫ్‌లోనూ కియారా సక్సెస్



సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సక్సెస్ ట్రాక్ కంటిన్యూ చేస్తూ పర్సనల్ లైఫ్‌ను కూడా ఎంతో ఎంజాయ్ చేస్తుంటారు. అలా ప్రొఫెషనల్, పర్సనల్ కెరీర్‌లో ఏ లోటూ లేకుండా ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరోయిన్ కియారా అద్వానీ). అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకులకు అట్రాక్ట్ చేసే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్ బిజీ భామల్లో ఒకరిగా మారిపోయింది. హిందీతో పాటు తెలుగులోనూ సినిమాలు చేస్తున్న కియారా.. ఒక పక్క సినిమాలు, యాడ్స్ చేస్తూనే మరోవైపు లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'వినయ విధేయ రామ', గేమ్ ఛేంజర్ సినిమాలతో పాటు మహేశ్ బాబుతో 'భరత్ అనే నేను'లో నటించి తెలుగు ఆడియన్స్‌ని కియారా అద్వానీ దగ్గరైంది. అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్ ఆమె సొంతం. 1992, జులై 31న ముంబైలో కియారా జన్మించింది. ఈ బ్యూటీ అసలు పేరు అలియా అద్వానీ. తండ్రి జగదీప్ అద్వానీ బిజినెస్‌మ్యాన్ కాగా, తల్లి జెనీవీవ్ జాఫ్రీ టీచర్. కియారా ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్‌లో స్కూలింగ్, తర్వాత జై హింద్ కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కంప్లీట్ చేసింది. అయితే ఆమె బంధువులు సినీ ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే బాలీవుడ్ గ్లోరీ, గ్లామర్‌కి అట్రాక్ట్ అయ్యింది. కియారా 2014లో 'ఫగ్లీ' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016లో వచ్చిన స్పోర్ట్స్ బయోపిక్ 'ఎం.ఎస్ ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేసి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చింది. లస్ట్ స్టోరీస్‌లో (2018) పోషించిన అన్ సాటిస్‌ఫైడ్ లైఫ్ పార్ట్‌నర్ క్యారెక్టర్‌తో తనలోని టాలెంట్‌ని బయటపెట్టింది. ఇక షాహిద్ కపూర్‌తో కలిసి సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో ప్రీతి క్యారెక్టర్ హైలెట్. గుడ్ న్యూజ్, షేర్షా, భూల్ భూలైయా 2, జగ్ జగ్ జీయో, సత్యప్రేమ్ కి కథ వంటి మరెన్నో చిత్రాలు చేసింది. డాన్ 3, టాక్సిక్ మూవీల్లోనూ నటిస్తోంది. కియారా కాంటెంపరరీ లైఫ్‌స్టైల్ తన క్యారెక్టర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆమె బాలీవుడ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రాను లవ్ మ్యారేజ్ చేసుకుంది. షేర్షా సినిమా షూటింగ్ టైమ్‌లో వీరి మధ్య ప్రేమ చిగురించింది. ఇప్పుడు వీరిద్దరికి కుమార్తె పుట్టింది. ప్రస్తుతం కియారా ఫ్యామిలీ బాంద్రాలో నివసిస్తోంది. ఈమె తన పర్సనల్ లైఫ్ అప్‌డేట్స్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది.

# ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

## సెన్సార్ బోర్డును తప్పుపట్టిన హైకోర్టు

తిరువనంతపురం, ఫిబ్రవరి26 : సరిగ్గా విడుదలకు ఒక్కరోజు ముందు 'ది కేరళ స్టోరీ2' మూవీకి న్యాయపరంగా ఎదురుదెబ్బ తగిలింది. సినిమా ప్రచార చిత్రంలో కేరళను తప్పుగా చూపించారని, మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల వేదికగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా విడుదలపై స్టే విధించాలని, సెన్సార్ సర్టిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై గురువారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) తీరును హైకోర్టు తప్పుపట్టింది. సినిమా పునః పరిశీలించాల్సిందిగా జస్టిస్ కురియన్ థామస్ సీబీఎఫ్‌సీకి సూచించారు. అప్పటివరకూ సినిమా విడుదలపై స్టే విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా ఈ సినిమా రూపొందింది. దీనికి కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించారు.

ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా నటించారు. ప్రేమ మాయలో పడి కొందరు అమ్మాయిలు.. కన్నవాళ్లను ఎదురించి తమ ప్రియుడితోనే జీవితం అనుకుని దూరమవుతుంటారు. కానీ రోజులు గడుస్తున్నకొద్దీ ఆ ప్రేమే ఓ పెద్ద మోసమని తెలుసుకున్నాక దిక్కుతోచని పరిస్థితుల మధ్య ఎవరికీ చెప్పుకోలేని హింసని భరిస్తుంటారు. అలాంటి నిజజీవిత కథాంశంతో 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' రూపొందింది. ఫిబ్రవరి 27న ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ హైకోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం వాయిదా పడింది.

## బేతాళ పాడు వీరభద్రుని ఆహ్వానం అందుకున్న ఎమ్మెల్యే రామదాసు

### వీరభద్రుని ప్రతిష్ట ప్రారంభానికి వస్తాను అన్న ఎమ్మెల్యే రామదాసు నాయక్





జూలూరుపాడు ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళపాడు పంచాయతీ యాదవ నగర్ సెంటర్లో నిర్మిస్తున్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం నిర్మాణం పూర్తి కావడంతో వీరభద్రుని దేవాలయ కమిటీ బేతాళ పాడు గ్రామ కాంగ్రెస్ నేతల కార్యకర్తల సహకారం తో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రామదాసు నాయక్ ను కలవడానికి కొత్తగూడెం తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయ నిర్మాణ పనులను వివరించి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలకు రావాలని ఆహ్వానించారు. గుడి నిర్మాణ పనులకు పెద్ద మొత్తం లో స్పందించి ఫిబ్రవరి 8 వ తారీకు తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రామదాసు నాయక్ స్పందించిన తీరుకు వీరభద్రుని స్వామి ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బేతాళ పాడు గ్రామ కాంగ్రెస్ నేతలు యువజన నాయకులు యాదవ నగర్ వీరభద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్

**-జనగామ జిల్లా పేరును జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**-జనగామ జిల్లా అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషించిన కలెక్టర్.**

**-ఈ నెల 27 న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్.**



గద్వాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ముందుండటమే కాక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని పేరుగాంచిన అధికారి రిజ్వాన్ బాషా షేక్. జనగామ జిల్లా కలెక్టర్ గా రిజ్వాన్ బాషా షేక్ రెండేళ్లు పూర్తి చేసుకుని జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈనెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రిజ్వాన్ బాషా షేక్ తన విధి నిర్వహణలో అంకితభావం కలిగిన అధికారిగా పేరుగాంచారు. అక్షరాస్యతలో జోగులాంబ గద్వాల జిల్లా వెనకబడి ఉండడంతో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కలెక్టర్ ఈ ప్రాంతంలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించడమే కాక అన్ని రంగాల్లో గద్వాల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తారనడంలో అతిశయోక్తి లేదు. జనగామ జిల్లా కలెక్టర్ గా సంక్షేమ పథకాల అమలులో చేసిన విశేష సేవలు, అందుకున్న పురస్కారాలు ఆయన ప్రతిభకు తార్కాణాలుగా చెప్పవచ్చు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ జిల్లాలో సాధించిన ప్రగతి, అందుకున్న పురస్కారాలు ఆయన నిబద్ధతకు కొలమానాలుగా చెప్పవచ్చు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామ జిల్లాలో “మన జిల్లా – మన నీరు“ అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి విజయవంతమయ్యారు. ఈ క్రమంలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2025, నవంబర్ 18న దిల్లీలో జరిగిన 6వ జాతీయ జల అవార్డుల కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ. ఆర్. పాటిల్ చేతుల మీదుగా జల్ సంచాయ్ – జన్ భాగీధారీ 1.0 అవార్డు, అలాగే జల్ ప్రహరీ సమ్మాన్ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని సైతం అందుకున్నారు. అలాగే జనగామ జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అమలులో ప్రతిభ చూపినందుకు గాను 2025, అక్టోబర్ 9న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అందుకున్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు, ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి, సిబ్బందికి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఎన్నికల నిర్వహణను అధికారులు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించినందుకు గాను 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని 2026, జనవరి 25న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా పురస్కారాన్ని కూడా కలెక్టర్ పొందడం జరిగింది. దేశవ్యాప్తంగా జాతీయస్థాయిలో నిర్వహించిన చీూా (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) – 2024 సర్వేలో జనగామ జిల్లా విద్యార్థులు తృతీయ తరగతిలో 16వ స్థానం, ఆరవ తరగతిలో 35వ స్థానం, 9వ తరగతిలో 33వ స్థానం సాధించి, రెండు తెలుగు రాష్ట్రాల్లో కేవలం జనగామ జిల్లా విశిష్ట స్థానం సాధించడంలో విశేష కృషి చేసినందున 2025, సెప్టెంబర్ 5వ తేదీన గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డును అందుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను జనగామ జిల్లాలోని నిరుపేదలకు అందించేందుకు తరచు ఆయా ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటనలు చేసేవారు, వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహించేవారు. జనగాం జిల్లాను రాష్ట్ర, జాతీయ స్థాయిలో వివిధ అంశాల్లో ముందంజలో నిలబడేలా చేసిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీపై రావడం గర్వకారణంగా భావించవచ్చు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంకు గట్టు మండలం ఎంపిక కావడంతో నిర్దేశించిన అంశాల్లో 100% లక్ష్యాలను సాధించేందుకు కొత్త కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెడతారని చెప్పవచ్చు. అలాగే జిల్లాను అన్ని రంగాల్లో ముందుండేలా ఇక్కడి ప్రజాప్రతినిధులను, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పారదర్శకమైన పాలనతో గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందాలని జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాకు పతకాల పంట

### - రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులు - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(విజన్ ఆంధ్ర): రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ లో భాగంగా గోల్డ్ మెడల్స్ 7, సిల్వర్ మెడల్ 8, కాంస్య పతకాలు 7. బాల్ బ్యాట్మెంట్ లో రాష్ట్రం లో ప్రథమ స్థానంతో పాటు లక్షరూపాయలు నగదు. బాలురు అండర్ 20 రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం 75 వేల రూపాయల నగదు. సెపక్ థాక్రా మహిళల విభాగం లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి, 75 వేల రూపాయల నగదు హాకీ అండర్ 19 లో బాలికల విభాగం లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి తో పాటు 50 వేల రూపాయల నగదు, నెట్ బాల్ అండర్ 19 లో బాలుర విభాగం లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి 50 వేల రూపాయల నగదు బహుమతి పొందిన జిల్లా క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు, నిర్వహణకు భోజన వసతులకు సంబంధించి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ డి యం యఫ్ టి. ఫండ్ కింద 2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ పథకాలు సాధించిన క్రీడాకారులు ఆర్థిక సహాయంగా ముగ్గురు పరుశురాం, ఆనంద్, ఈశ్వర్ లకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున 75 వేల రూపాయలు గత డిసెంబర్ లో ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేకంగా చొరవచూపి జిల్లాకు పతకాల సాధించే విధంగా కృషి చేశారు. జిల్లాకు ఇన్ని పథకాలు సాధించిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రతీ సారి పథకాలు సాధిస్తూ క్రీడా హబ్ గా మార్చడానికి అన్ని క్రీడాసంఘాలు కృషి చేయాలని కోరారు. లాంగ్ జంప్ జావలింగ్ త్రో బంగారు పతకం పరుశురాం , 800 మీటర్స్ ఈశ్వర్ సిల్వర్, లాంగ్ జంప్ శ్రీనిధి వెండి పథకం, జావలింగ్ త్రో ఈశ్వర్ ప్రసాద్, కాంస్య పతకం, అమృత, కాంస్య పతకం, బాక్సింగ్ స్వేటిజ 48 కేజీల విభాగం లో బంగారు పతకం, రోయింగ్ అండర్ 14 బాలికలు డబుల్స్ లో బంగారు, సింగ్ లో వెండి పథకం విద్యా సాయి సాధించారు. యోగా లో సహస్ర, సింధు జా, సునీత బంగారు పతకాలు, సిల్వర్ కవిత, శిరీష, కుస్తీ పోటీలలో ప్రభాస్, భాస్కర్ సిల్వర్, జ్యోతి, అనిల్, ప్రవీణ్ కాంస్య పతకాలు, కరాటే లో వంశీ సిల్వర్ , రోహిత్ కాంస్య పతకం, క్యారమ్ డబుల్స్ లో ప్రణయ్, రాజు కాంస్య పతకం లు సాధించి జిల్లాకు రోల్డ్ మోడల్ గా నిలిచారని కలెక్టర్ అభినందించారు. వ్యక్తిగత క్రీడలలో బంగారు పథకానికి 20 వేల రూపాయలు

వెండి పథకానికి 15 వేల రూపాయలు

కాంస్య పతకం నకు 10 వేల రూపాయలు మొత్తంగా 6 లక్షల 89 వేల రూపాయలు, ట్రోఫీ తో పాటు నగదుగా పొందడం జరిగింది ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, రంగ వెంకటేశ్వర గౌడ్, సలాం, క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థినులు





ఖమ్మం, ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర ): జాతీయస్థాయి రబ్బీ పోటీల్లో రఘునాథపాలెం మండలం కి చెందిన తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలకు ఖమ్మం బాలిక -1 పాఠశాల విద్యార్థినుల అద్భుత ప్రతిభను కనబరిచిన రాష్ట్ర జిల్లాస్థాయిలో ఖ్యాతిని సొంతం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం. శైలజ హర్షం వ్యక్తం చేశారు రఘునాథపాలెం మండలం శారద ఇంజనీరింగ్ కాలేజ్ కళాశాలలో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ఖమ్మం గర్ల్స్-1 బాలికల పాఠశాల విద్యార్థిను జాతీయస్థాయి రబ్బీ పోటీల్లో పాల్గొని విజయకేతనం ఎగరవేసి పాఠశాలకు తిరిగి వచ్చిన విద్యార్థులను బుధవారం ఉపాధ్యాయులు సిబ్బంది ఘనంగా సన్మానించారు . ఈ సందర్భాలలో ప్రధానోపాధ్యాయురాలు ఏం శైలజ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ కే లో ఇండియా ఉమెన్స్ రబ్బీ లీగ్ పోటీలో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ఖమ్మం గర్ల్స్ -1 విద్యార్థినుల అండర్ 15 విభాగాలలో జాతీయస్థాయిలో మూడవ స్థానాన్ని సాధించి కాంస్య పథకాలను కైవసం చేసుకోవడానికి అత్యంత గర్వకారణం అన్నారు ప్రత్యేకంగా ఎండి ఆఫ్రిన్ 9వ తరగతి షేక్ సన 9వ తరగతి షేక్ సల్మా మెహతా 8 తరగతి, కే సాయి ప్రహర్షిని 9వ తరగతిలో కాస్యం పథకాలు సాధించడం ప్రశంసనీయమని తెలిపారు అలాగే ఖమ్మం జిల్లా రబ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ బాలికల విభాగంలో మొత్తం 11 మంది ద్వితీయ స్థానాన్ని సాధించగా అందులో నలుగురు విద్యార్థులు తమ పాఠశాలకు చెందిన వారు ఉండటం పాఠశాలలకు మండలానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందన్నారు గ్రామీణ ప్రాంత బాలికలు జాతీయస్థాయిలో రాణించడం ద్వారా క్రీడల్లోనూ తమ సత్తా నిరూపించారని భవిష్యత్తులో మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు విజేతలుగా నిలిచిన క్రీడాకారులు పాఠశాల తరఫున శాలువాలతో సత్కరించి వారి తల్లితండ్రులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమాలలో పి ఈ టి శ్రీమతి ప్రేమారాణి ఉపాధ్యాయునులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏం శైలజ పాల్గొని విద్యార్థినులకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా డిస్టిక్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా విద్యార్థినులకు అభినందనలు తెలిపారు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎజె అరుణకుమారి విజిలెన్స్ ఆఫీసర్ సీతారాములు ప్రత్యేకంగా విద్యార్థినులను అభినందించారు

## పంచాయతీల్లో పడకేస్తున్న పారిశుధ్యం




కూసుమంచి, ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర): కూసుమంచి మండలంలోని 41 గ్రామపంచాయతీలలో ప్రతిగ్రామానికి ఓ ప్రభుత్వాధికారి ఉండాలని గతప్రభుత్వం ప్రతిగ్రామానికి ఓ కార్యదర్శిని నియమించింది. గ్రామంలోని పారిశుధ్యం, ఇంటిపన్నులు, మంచినీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ, ఇంకా ఎన్నోరకాల కార్యక్రమాలు నిర్వహించడం ప్రతిపంచాయతీలో కార్యదర్శి బాధ్యత. అంతటి బాధ్యతాయుతమైన విధినిర్వహించాల్సిన పంచాయతీ కార్యదర్శులకు ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన నాడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏ గ్రామానికి కేటాయించిన కార్యదర్శి అదే గ్రామంలో నివాసం ఉండాలనదే గ్రామ కార్యదర్శి ప్రధాన విధి. గ్రామంలో నివాసం ఉంటూ ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శులు కొందరు జిల్లాలోని సుదూర ప్రాంతాలనుంచి తమ ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతూ ప్రజాపాలన, సంక్షేమం, పారిశుధ్యం, మొత్తంగా విధినిర్వహణ మరిచి, కుటుంబ సమస్యలు, ప్రయాణంలో ప్రయాస సమస్యలతో ప్రభుత్వ లక్ష్యాన్ని అటకెక్కిస్తున్నారు. మండలపరిషత్ కార్యాలయంలో మీటింగ్ ఉందని ఎంపీడీవోనుంచి గానీ, ఎంపీవోనుంచి కానీ సమాచారం అందితే కొందరికైతే పండగే. ఏచక్కా పంచాయతీలకు వెళ్లకుండానే సరాసరి మండలపరిషత్ కార్యాలయానికి హాజరుకావడం, మీటింగ్ అయిపోగానే నేరుగా ఇండ్లకు వెళుతున్నారు. ఇక ఆరోజు గ్రామస్తులనుంచి ఫోన్ కాల్ వచ్చిందంటే సాకు దొరికినట్లే. మండల ఆఫీసులో మీటింగ్ ఉంది..సాయంత్రం వరకు రాలేను..రేపు కలుద్దాం అంటూ సమాధానం చెబుతున్నారని పలు గ్రామాలకు చెందిన ప్రజలు వాపోతున్నారు. ఆ తతంగం అంతా మండలంలోని కొన్ని గ్రామాల కార్యదర్శులు చేస్తున్న వ్యవహారం. కొందరు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా గ్రామాలకు చేరి ప్రజలకు అందుబాటులో ఉంటుంటే ఈ తప్పించుకునే కొద్దిమంది కార్యదర్శుల తీరు పనిచేయాలనే తపన ఉన్నవారిని కూడా చేయనిచ్చేలా లేదు.

## పట్టణ ప్రైవేట్ డాక్టర్లు 24 గంటలకు వైద్య సౌకర్యాన్ని కల్పించాలి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 26 (విజన్ ఆంధ్ర): పురపాలక కేంద్రంలో పలు ప్రైవేట్ ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసుకొని ప్రాక్టీస్ చేస్తున్న ఆర్ఎంపీలు గురువారం పురపాలక చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం వారు గెలిచిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ తడక వెంకటేశ్వర్లు వారితో సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ పురపాలక కేంద్రంలో ప్రజలకు ప్రతి ఒక్కరికి 24 గంటలు వైద్య సదుపాయం అందుబాటులో ఉండే విధంగా ప్రైవేట్ డాక్టర్లు సహకరించాలని వారిని ఆయన కోరారు. అంతే కాక అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు, ప్రమాద బారిన పడిన వచ్చే రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండడంతో పాటు వారికి సరైన మార్గ నిర్దేశం చేసి వారి ప్రాణాలు నిలిపే బాధ్యత తమపై ఎంతో ఉందని వారికి ఆయన సూచించారు. 10 గంటల వరకే డాక్టర్లు అందుబాటులో ఉండడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనికి అనుగునంగా 24 గంటలు అందుబాటులో సౌకర్యం అందించే విధంగా డాక్టర్లను కోరగా వెంటనే వారు దానికి వారు అంగీకరించి అందుబాటులో ఉండే డాక్టర్ల నంబర్లను అందించారు. పట్టణ ప్రజల 24 గంటల వైద్య సౌకర్యం అందించడానికి సంసిద్ధంగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ కి వారు తెలియజేశారు దానికి అయిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండే డాక్టర్ల ఫోన్ నెంబర్లు , 1. లక్ష్మీ హాస్పిటల్, డాక్టర్ సీత భాస్కర్ 9848732184. 2. ఆదిత్య హాస్పిటల్, డాక్టర్ వనం మన్మోహన్, 9948261147,3. రమా క్లినిక్, డాక్టర్, పోట్ట బత్తిని విట్టల్ 7386690234,4. నిర్మల మెడికల్ హాల్, రుద్ర ధనంజయ, 9912359501. 5. కాంచన హాస్పిటల్, డాక్టర్, ఖ.ం. నాయుడు ,8919091008. 6. నిఖిల్ మెడికల్ హాల్, డాక్టర్ రుద్ర బాలరాజు, 9848020362. 7. బాలాజీ హాస్పిటల్, డాక్టర్, పి అనిత. 9948150255 సంబంధించిన డాక్టర్లు 24 గంటల అందుబాటులో ఉంటారని తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావు సిద్దిపేట ఎమ్మార్వో ఆఫీస్ ఆకస్మిక సందర్శన

**- అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు**

**- భూభారతి అమలు లోపాలు, వీఆర్ఏల సమస్యలు, నిషేధిత భూముల పెరుగుదలపై ఆగ్రహం**



సిద్దిపేట ప్రతినిధి, ( విజన్ ఆంధ్ర )ఫిబ్రవరి 26:మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చి ప్రజలను ఉద్ధరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, చేతల్లో మాత్రం ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 8 లక్షల 65 వేల అప్లికేషన్లు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారనే విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని ప్రశ్నించారు. భీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రైతులు భూమి రిజిస్ట్రేషన్ చేసుకుంటే వారం రోజుల్లో పాస్‌బుక్ ఇంటికే వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం భూభారతి పేరుతో రూ.300 ఫీజు వసూలు చేస్తున్నప్పటికీ ఆరు నెలలు గడిచినా పాస్‌బుక్ అందడం లేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 6 లక్షల 20 వేల మందికి ఉచితంగా సాదా బైనామాలు అమలు చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు సాదా బైనామాల అమలులో ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. స్లాట్ క్యాన్సిల్ చేసుకున్న వారికి డబ్బులు తిరిగి చెల్లించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 20 వేల మంది వీఆర్ఏలకు రెగ్యులరైజేషన్ చేసి వేతన స్కేల్ అమలు చేసిందని చెప్పారు. అందులో 60 ఏళ్లు దాటిన 4 వేల మంది వీఆర్ఏల వారసులకు ఉద్యోగం కల్పించేందుకు జారీ చేసిన జీవోను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. తక్షణమే ఆ జీవో అమలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిషేధిత భూముల సంఖ్య విపరీతంగా పెరిగి కోటి ఎకరాలు దాటిందని తెలిపారు. గతంలో 10 శాతం మాత్రమే ఉన్న నిషేధిత భూములు ప్రస్తుతం 20 శాతం దాటాయని పేర్కొన్నారు. నిషేధిత భూముల పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో వెబ్‌సైట్‌లో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై న్యాయస్థానం సూచనలు చేసినప్పటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ విషయంలో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిందని వ్యాఖ్యానించారు. మంత్రిగారి కుమారుడి భూ కబ్జాను అడ్డుకున్న ఎస్ఐని బదిలీ చేయడం ప్రభుత్వ వైఖరికి ఉదాహరణగా పేర్కొన్నారు. 58, 59 జీవోలు అమలు కాక అటకెక్కాయని, సాదా బైనామా ప్రక్రియలో అఫిడేవిట్ పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఈ అంశాలపై సమీక్ష నిర్వహించి అవినీతిని అరికట్టి సమస్యలను పరిష్కరించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## నేడు మేయర్ ,డిప్యూటీ మేయర్‌ల పదవి బాధ్యతల స్వీకరణోత్సవం

### - హాజారు కానున్న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిట శ్రీహరి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 ( విజన్ ఆంధ్ర ): మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ల పదవి బాధ్యతల స్వీకారోత్సవం శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారికంగా చేపట్టనున్నారు. ఈ మేరకు మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిట శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జిల్లా ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి అనిరుద్ రెడ్డి,జీ మధుసూదన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ఉదయం11:00 గంటలకు మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో మాహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కి ఏకగ్రీవంగా ఎన్నికైన మేయర్ మమత శ్రీనివాస్ ముదిరాజ్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పదవి భాధ్యతలు స్వీకరణ మహోత్సవ కార్యక్రమం జరుగనుంది. అతిథుల సమక్షంలో మమత సురేందర్ రెడ్డిలు పదవి బాధ్యతలను స్వీకరించాను అన్నారు.

ఈ మహోత్సవంలో మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, యువ నాయకులు, మాహబూబ్ నగర్ రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు, మహిళ అధ్యక్షురాలు, చీూఖ× నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీసీ సెల్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ యూత్ విభాగము మహిళా విభాగము కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు ఈ కార్యక్రమంలో పాల్గొనలని డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి కోరారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.